


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## మున్సిపల్ కార్మికులకు

# రూ.కోటి బీమా



- అక్టోబర్ 2నాటికి చెత్తరహిత మున్సిపాలిటీలు
- ప్రతిపక్ష హోదా దక్కని వైసీపీ ఓ విషవృక్షం
- వైసీపీ భూస్థాపితంతోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్
- మునిగింది అమరావతి కాదు... అవినీతి వైసీపీ
- అపోహలొద్దు, అర్హులందరికీ దివ్యాంగ పింఛన్లు
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం చంద్రబాబు స్పష్టం

2

# ఇదీ.. వాళ్ల దుర్మార్గం!

- వైసీపీ అనైతిక రాజకీయంపై సీఎం నిప్పులు
- జగన్ పార్టీ కుట్రలు ఏకరువు పెట్టిన చంద్రబాబు
- ఏపీలో బొమ్మాళీ భూతమంటూ చమత్కారం

3

## పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య రక్ష!



- ప్రమాద, ఆరోగ్య బీమా పథకాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రి
- 56వేల కార్మికుల మేలుకోరుతూ యాక్సిస్ బ్యాంక్ అకౌంట్లు
- పథకం కింద రూ.కోటి బీమా కవరేజీ
- తక్కువ ప్రీమియంతో మేలైన ఆరోగ్య బీమా

3




## తెలుగుజాతి సాహసానికి.. ప్రతీక.. టంగుటూరి

5

*- సీఎం చంద్రబాబు ఘన నివాళి*

ఆంధ్రకేసరి ఆశయసాధనకు కృషి: మంత్రి నారా లోకేష్



## సురవరం మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది

- సంతాపం ప్రకటించిన సీఎం చంద్రబాబు

5

నేతల విగ్రహాలను అవమానిస్తే

## కఠిన చర్యలు

- సీఎం చంద్రబాబు

5

## స్వచ్ఛ ఆలోచనతోనే స్వర్ణాంధ్ర సాధ్యం



- ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు పరిశుభ్రతే కీలకం
- పెద్దాపురంలో మ్యాజిక్ డ్రెయిన్స్ పరిశీలించిన సీఎం చంద్రబాబు

5

## పదుగురినీ పలకరిస్తూ.. ప్రజలకు అభివాదం చేస్తూ..

- స్వచ్ఛతా ర్యాలీలో సీఎం చంద్రబాబు

4


## సురవరం సేవలు చిరస్మరణీయం

- మంత్రి నారా లోకేష్

5

# మన కష్టమే మన బలం!





- ఈస్థాయికి రావడానికి పడిన కష్టాన్ని విస్మరించొద్దు
- వైసీపీ ప్రతిపక్షం కాదు.. విషవృక్షం
- ఫేక్ ప్రచారాలే.. ఆ పార్టీ రాజకీయ సిద్ధాంతం
- వాళ్లే వివాదం సృష్టించి.. ప్రభుత్వంపై రాళ్లేస్తారు
- సమర్థంగా తిప్పికొట్టకుంటే పార్టీకి, రాష్ట్రానికి నష్టం
- ప్రజలకు అర్థమయ్యేలా వాస్తవాలు వివరించాలి
- అందుకు, నేతలు నిత్యం ప్రజల్లోనే ఉండాలి
- అధికారంలో ఉన్నామని మౌనం వహిస్తే ప్రమాదం

4

- సాధించిన ప్రగతి, సంక్షేమాన్ని ప్రజలకు చెప్పాలి
- సెప్టెంబరు 6న 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' నిర్వహిద్దాం
- పార్లమెంట్ కమిటీల నియామకంలో పారదర్శకత ముఖ్యం
- కమిటీ నియామకంలో సోషల్ రీయింజనీరింగ్
- టీడీపీ జాతీయాధ్యక్షుడు, సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- పార్లమెంట్ కమిటీల ఏర్పాటుపై మొదలైన కసరత్తు

## జర్నలిస్టులకు అవకాశం

జర్నలిజంలో అనుభవం ఉండి.. సమకాలీన రాజకీయ అంశాలపై సమర్థ విశ్లేషణలు అందించగల అనుభవజ్ఞులకు ఆహ్వానం. తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో అనలిస్టులుగా పని చేయడానికి ఆసక్తికలిగిన అభ్యర్థులు.. తమ దరఖాస్తులను కింద పేర్కొన్న వాట్సాప్ నెంబర్‌కు పంపించవచ్చు. రాజకీయ, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహనతోపాటు.. సరళమైన తెలుగుపై పట్టు ఉండాలి. సంక్షిప్తరూపంలో భావ వ్యక్తీకరణ చేయగల సమర్థత ఉండాలి.

*తెలుగుదేశం పార్టీపట్ల నిబద్ధత, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న జర్నలిస్టులు, అనుభవజ్ఞులు దరఖాస్తు చేయవచ్చు.*

**దరఖాస్తులను 9440477221 మొబైల్ నెంబరుకు పీడీఎఫ్ ఫార్మాట్‌లో వాట్సాప్ చేయవచ్చు.**

టీడీపీ నాలెడ్జ్ సెంటర్,
తెలుగుదేశం కేంద్ర కార్యాలయం, మంగళగిరి.

చైతన్యరథం

# మున్సిపల్ కార్మికులకు రూ.కోటి బీమా



- అక్టోబర్ 2నాటికి చెత్తరహిత మున్సిపాలిటీలు
- ప్రతిపక్ష హోదా దక్కని వైసీపీ ఓ విషవృక్షం
- వైసీపీ భూస్థాపితంతోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్
- మునిగింది అమరావతి కాదు... అవినీతి వైసీపీ
- అపోహలొద్దు, అర్హులందరికీ దివ్యాంగ పింఛన్లు
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం చంద్రబాబు స్పష్టం

పెద్దాపురం (చైతన్య రథం): ప్రజారోగ్య రక్షణకు తమ ఆరోగ్యాలు ఫణం పెడుతున్న మున్సిపల్ కార్మికుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కొత్త వేతన అకౌంట్ల ద్వారా రాష్ట్రంలో పనిచేస్తున్న 55,686 మంది కార్మికులకు అదనపు ప్రయోజనం చేకూరుస్తున్నామన్నారు. ప్రమాదవశాత్తూ మరణించిన రెగ్యులర్ కార్మికులకు రూ.1 కోటి, ఔట్‌సోర్సింగ్ వర్కర్లకు రూ.20లక్షల చొప్పున కుటుంబాలకు బీమా సొమ్ము అందజేస్తామన్నారు. శాశ్వత వైకల్యం పొందినా ఇంతే మొత్తాన్ని అందిస్తామని ప్రకటించారు. అదే విధంగా వారి పిల్లలకు రూ.8లక్షల వరకు విద్యాసాయం అందిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛతా ర్యాలీలో వైద్య విద్యార్థులు, స్థానికులతో కలిసి సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సభలో ప్రజావేదిక నుంచి మాట్లాడారు.

## పరిసరాల శుభ్రత... అందరి బాధ్యత

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా చంద్రబాబు స్పష్టం చేశారు. 'గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేసిందే కానీ చెత్తను తొలగించలేదు. 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తతో రాష్ట్రాన్ని చెత్తమయం చేశారు. అక్టోబర్ 2నాటికి అన్ని మున్సిపాలిటీల్లో నూటికి నూరుశాతం చెత్తను తొలగిస్తాం. గ్రామాలు, పట్టణాలే కాదు.. మన ఆలోచనలూ స్వచ్ఛంగా ఉండాలి. మంచి మనసున్న వ్యక్తులుండే తూర్పుగోదావరి జిల్లాలో కూడా గడిచిన ఐదేళ్లలో రౌడీయిజం సాగించారు. చెత్తనుంచి సంపద సృష్టించే ఆలోచన చేస్తున్నాం. చెత్త నుంచి కంపోస్ట్ తయారు చేయడం, ప్లాస్టిక్ నియంత్రించడంపై ప్రత్యేక దృష్టి పెట్టా'మని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు.

## పెట్టుబడులు తెస్తుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారు

వైసీపీ విష ప్రచారాలు, ఫేక్ రాజకీయాలు చేస్తోందని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీ రాజకీయాలు, తప్పుడు విధానాలే సిద్ధాంతంగా వైసీపీ పనిచేస్తోందని ధ్వజమెత్తారు. గడిచిన పదేళ్లలో జరిగిన విష ప్రచారాలను, వైసీపీ కుట్రలను ప్రజలకు వివరించారు. 'మేము ప్రజల కోసం మంచి పనులు చేస్తుంటే వైసీపీ విషం చిమ్ముతోంది. గత ఐదేళ్లలో రాష్ట్రంలో అరాచకాలు సృష్టించి మాపై విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమం, సుపరిపాలన, అభివృద్ధితో ముందుకెళుతున్నాం. ఒక్కో ఇటుక పేర్చుకుంటూ... ఒక్కో మెట్టు ఎక్కుతూ ప్రయాణం చేస్తున్నాం. దేశ విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకొస్తుంటే రాజకీయ లబ్ది కోసం అభివృద్ధికి అడుగడుగునా అడ్డంకి సృష్టిస్తున్నారు' అంటూ వైసీపీపై ధ్వజమెత్తారు.

## మనది విజన్... వైసీపీది క్రిమినలిజం

మనది విజన్ రాజకీయం. వైసీపీది క్రిమినల్ రాజకీయం అంటూ జగన్ పార్టీ తీరును ముఖ్యమంత్రి తీవ్రంగా ఎండగట్టారు. 'వైసీపీ చేసేవన్నీ నీచ రాజకీయాలే. మనది అభివృద్ధి రాజకీయం. వైసీపీది రాష్ట్రానికి అనర్థం రాజకీయం. మనది సంక్షేమ రాజకీయం... వాళ్లది సంక్షోభ రాజకీయం. మనది విజన్ రాజకీయమైతే.. వైసీపీది క్రిమినల్ రాజకీయం. తప్పుడు పోస్టు సోషల్ మీడియాలో పెట్టడం, దాన్ని తీసుకుని సాక్షి, ఇతర బ్లూమీడియా ప్రచారం చేయడమే వైసీపీ రాజకీయం. ఇలాంటి రాజకీయాలు, ఇలాంటి రాజకీయ పార్టీలు మనకు అవసరం లేదు. నా రాజకీయ జీవితంలో వైసీపీలాంటి రాజకీయ పార్టీని చూడలేదు. దేశంలో ఏ రాజకీయ పార్టీకైనా సొంత టీవీ ఛానల్, పేపర్ ఉన్నాయా..? తప్పుడు వార్తలు వేయడానికి పేపర్, టీవీ పెట్టుకున్నారు. నేర చరిత్ర కలిగిన వారు రాజకీయాల్లోకి వచ్చి అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. మహిళలపై ఫేక్ ప్రచారం చేస్తున్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా రాకపోవడంతో బయట తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. వైసీపీ విషవృక్షంలాంటి పార్టీ. నేరాలు, ఘోరాలు చేసి రాజకీయాల్లో మనుగడ సాధించలేరని వారు గుర్తుంచుకోవాలి. ఒకప్పుడు రాష్ట్రంలో నక్సలిజంపై పోరాడాం. సీమలో ఫ్యాక్షన్ మాట వినపడకుండా చేశాం. నా దగ్గర వారి ఆటలు సాగనివ్వను' అని సీఎం చంద్రబాబు తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

## దోమలపై దండయాత్ర అంటే ఎగతాళి చేశారు

వర్షాలకు సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉందని.. ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే దోమలు పెరుగుతాయని సీఎం చెప్పారు. డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా ముప్పు తలెత్తుతోందన్నారు. 'లక్షల రూపాయిలు వైద్యానికి ఖర్చు చేయాల్సి వస్తోంది. నేను 2014-19లో దోమలపై యుద్ధం అంటే నన్ను ఎగతాళి చేశారు. కానీ గత ప్రభుత్వం ప్రజారోగ్యంపై తీవ్ర నిర్లక్ష్యం వహించింది. కనీసం బ్లీచింగ్ కూడా చల్లలేదు. అప్పులుచేసి సంక్షేమం ఇస్తే దీర్ఘకాల ప్రయోజనాలు ఉండవు. సంపద సృష్టితోనే సంక్షేమం సాధ్యమవుతుంది. సాధ్యమా? అనుకున్న సూపర్ సిక్స్ హామీలు సాధ్యం చేసి చూపించాం. అర్హులందరికీ సంక్షేమం అందిస్తున్నాం. బీజేపీ, జనసేనతో కలిసి ఓవైపు రాష్ట్ర పునర్నిర్మాణం, మరోవైపు అభివృద్ధి, సంక్షేమ పథంలో నడిపిస్తున్నాం. ఆగస్టు 1న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశాం. ప్రతి నెలా 63 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నాం. ఆగస్టు 2న అన్నదాత సుఖీభవకు శ్రీకారం చుట్టి మొదటవిడతగా రూ.7,000 ఖాతాల్లో వేశాం. ఈనెల 7న నేతన్నలకు అండగా నిలిచేలా... మర మగ్గాలకు నెలకు 500 యూనిట్లు, చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. త్వరలో నేతన్న భరోసా పేరుతో ఒక్కో చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.25 వేలు ఇస్తామని ప్రకటించాం. నాయీ బ్రాహ్మణులకు లబ్ది చేకూరేలా... సెలూన్లకు నెలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ప్రారంభించాం' అని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు.

## స్త్రీ శక్తి సూపర్ హిట్

ఆగస్టు 15న స్త్రీశక్తి పథకానికి శ్రీకారం చుట్టామని, ఉచిత బస్సు అంటే కొందరు ఎగతాళి చేశారని ముఖ్యమంత్రి అన్నారు. అయినప్పటికీ ఆచరణలో చేసి చూపించామని తెలిపారు. 'ఇప్పటివరకూ కోటిమంది మహిళలు ఉచిత బస్సు ద్వారా ప్రయాణం చేశారు. 19న నాకెంతో ఇష్టమైన పీ-4ను క్షేత్రస్థాయిలో అమలును ప్రారంభించాం. 21న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభించాం. పేదరికం లేని సమాజమే నా లక్ష్యం. రాష్ట్రంలో పేదరికం అనే మాట వినపడకూడదని పని చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి

పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప తన నియోజకవర్గం కోసం ఏదడిగా కాదనకుండా చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇంకా చెప్పాలంటే అడిగిన దానికంటే ఎక్కువే చేస్తానన్నారు. 'పెద్దాపురం, సామర్లకోటలో ఇంటింటికీ కుళాయి కోసం రూ.75 కోట్లు వ్యయమవుతుందని చెప్పారు. అమృత పథకం కింద నిధులు మంజూరు చేసి రెండేళ్లలో పూర్తి చేస్తాం. పెద్దాపురంలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణంతోపాటు డిగ్రీ కాలేజీ కూడా ఏర్పాటు చేస్తాం. పెద్దాపురంలో 15 మెగావాట్ల సామర్థ్యంతో రూ.330 కోట్లతో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం. దీన్ని 18 నెలల్లో పూర్తి చేస్తాం' అని సీఎం చంద్రబాబు ప్రకటించారు. కార్యక్రమంలో మంత్రి నారాయణ, కాకినాడ ఎంపీ ఉదయ్, స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప సహా జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, మున్సిపల్ శాఖ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఇదీ.. వాళ్ల దుర్మార్గం!

- వైసీపీ అనైతిక రాజకీయంపై సీఎం నిప్పులు
- జగన్ పార్టీ కుట్రలు ఏకరువు పెట్టిన చంద్రబాబు
- ఏపీలో బొమ్మాళీ భూతమంటూ చమత్కారం



పెద్దాపురం (చైతన్య రథం): గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి పరుగులు తీస్తుంటే.. ప్రతిపక్ష హోదాకూడా దక్కించుకోని వైసీపీ అడ్డంకులు సృష్టిస్తోందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రమాదకరమైన విషపూరిత ప్రచార రాజకీయాలతో రాష్ట్ర ప్రగతిని దెబ్బతీసే ప్రయత్నం చేస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి హాజరైన చంద్రబాబు.. స్వచ్ఛతా ర్యాలీ అనంతరం నిర్వహించిన సభలో వైసీపీ దుర్మార్గ రాజకీయాలను ఎండగట్టారు. వైసీపీ సాగించిన అత్యంత విషపూరిత ప్రచారాలైన పది అంశాలను సీఎం చంద్రబాబు ఏకరువు పెడుతూ.. రాష్ట్రంలో ఎలాంటి దుష్ట రాజకీయ పార్టీ ఉందో, వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో అర్థం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

1. **వివేకా హత్య కేసు:** బాబాయి హత్య అనేది దేశంలోనే క్రిమినల్ పాలిటిక్స్‌కు కేస్ స్టడీ... అవునా? కాదా? తప్పుడు ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందారా లేదా?
2. **కోడి కత్తి డ్రామా:** ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నాడు కోడి కత్తి డ్రామా ఆడారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఆ కేసు ఎటుపోయిందో మీరే చూశారు. దీన్ని మిస్టరీగా మార్చారు.
3. **గులకరాయి డ్రామా:** సీఎంగా ఉండి గులకరాయితో హత్యాయత్నమంటూ కట్టుకథలతో ఎన్నికల డ్రామా ఆడారు.
4. **డయాఫ్రమ్ వాల్:** అసమర్థతో, నిర్లక్ష్యంతో, అహంకారంతో పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోవడానికి కారణమై... ఆ నెపాన్ని మాపైనే నెట్టారు.
5. **పింఛన్ల నిలిపివేత:** 2024 ఎన్నికల సమయంలో వాలంటీర్లతో పింఛన్లు ఇవ్వొద్దంటే.. ఏకంగా ఇంటికివెళ్లి పింఛను ఇవ్వడమే ఆపేశారు. అక్కడికి రా.. ఇక్కడికి రా.. అంటూ వాళ్ల రాజకీయం కోసం వృద్ధులను మండుటెండలో తిప్పారు. 16మంది వృద్ధుల ప్రాణాలు తీసి... దానికి చంద్రబాబు కారణమని సొంత మీడియా ద్వారా ఊదర గొట్టారు.
6. **సింగయ్య మృతి:** 2024 ఎన్నికల తీర్పు తరువాతా వాళ్లు మారలేదు. పరామర్శల పేరిట యాత్రలు చేస్తున్నారు. ఈ రాజకీయ ఉనికి యాత్రల కోసం అమానుషంగా తమ వెహికల్‌తో తొక్కించి సింగయ్య అనే కార్యకర్త ఉసురు తీశారు. వీడియో బయటపడే వరకు అసలు ఏంజరిగిందనే విషయాన్ని దాచిపెట్టారు. వీడియో బయటికి వచ్చాక.. సింగయ్య భార్యను ప్రలోభపెట్టి... అంబులెన్సులో చంపేశారని మనపైనే విమర్శలు చేయించారంటే వాళ్లు ఏస్థాయి క్రిమినల్స్ అనేది అర్థం చేసుకోవాలి.
7. **వీడియో మార్ఫింగ్:** జనం తన కోసం ఎగబడుతున్నట్టుగా బిల్డప్ ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. నెల్లూరు పర్యటనలో బంగారుపాళ్యం జనాన్ని మిక్స్‌చేసి చూపించారు.
8. **మునిగింది రాజధాని కాదు:** వైసీపీ 'రాజధాని అమరావతిపై ఎప్పుడూ విషం కక్కే వైసీపీ... అమరావతి మునిగిందంటూ తప్పుడు ప్రచారం చేస్తోంది. అమరావతిపై విషం చిమ్మాలనే ప్రయత్నంలో రాష్ట్ర బ్రాండ్‌ను కూడా దెబ్బ తీస్తున్నారు. రాజధాని మునగలేదు. విష ప్రచారంలో వైసీపీ మునిగింది. రాజకీయంగానూ పూర్తిగా మునిగిపోతుంది.
9. **పెట్టుబడులు వద్దంటూ లేఖలు:** 'తాము అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో కంపెనీలను వెళ్లగొట్టిన వైసీపీ పాలకులు... ప్రతిపక్షంలోనూ కుట్రలు కంటిన్యూ చేస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రానివ్వకుండా సంస్థలకు లేఖలు రాస్తున్నారు.
10. **పింఛన్లపై తప్పుడు ప్రచారాలు:** 'ఇప్పుడు మళ్లీ పింఛన్లపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. వాళ్ల హయాంలో వేలు, లక్షల మంది అనర్హులకు, పార్టీ కార్యకర్తలకు పింఛన్లు ఇచ్చారు. వీటిపై వెరిఫికేషన్ జరుగుతుంటే... 4 లక్షల పింఛన్లు తీసేశారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఒక్క పింఛను కూడా ఇప్పటికి తీయలేదు. అర్హులైన వారి ఏ ఒక్క పింఛనూ తీసేది లేదు. అనర్హులకు తప్పుడు పత్రాలతో పింఛన్లు ఇప్పించారు. అనర్హులకు ఫించన్లు ఇచ్చి.. అర్హులను వైసీపీ పక్కన పెట్టింది. కూటమి ప్రభుత్వం అలా చేయదు. అనర్హులను పక్కన పెడుతుంది.. అర్హులకు పింఛన్లు ఇస్తుంది-అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఏపీలో బొమ్మాళీ భూతం...

ఈ సందర్భంగా అరుంధతి సినిమా గుర్తుందా? అంటూ సీఎం సభికులను ప్రశ్నించారు. సభికులనుంచి 'వదల బొమ్మాళీ..' అంటూ సమాధానం వచ్చింది. దీంతో మీరే ఆ విషయం చెప్పండంటూ ముఖ్యమంత్రి సభికులకే మైక్ ఇచ్చారు. 'వదల బొమ్మాళీ.. వదల' అంటూ అరుంధతి సినిమాలో పశుపతి పాత్రధారి చెప్పిన డైలాగును సభికులు చెప్పడం ఆసక్తిని రేకెత్తించింది. అలాంటి భూతం మళ్లీ దుష్ప్రచారం చేస్తూ వస్తోందని.. ఆ భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని సీఎం చంద్రబాబు ప్రజలకు జాగ్రత్త చెప్పారు. పెళ్లి చేయాలంటే అటు ఏడు తరాలు.. ఇటు ఏడు తరాలు చూస్తాం. ఏదైనా ఊరిలో పరిస్థితులు సరిగా లేకుంటే ఆ ఊరిలో ఉండేవారికి పిల్లనిచ్చేందుకు వెనుకాడతాం. అలాగే ఓటు వేసేటప్పుడూ మంచీ, చెడూ ఆలోచించి ఓటేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య రక్ష!

- ప్రమాద, ఆరోగ్య బీమా పథకాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రి
- 56వేల కార్మికుల మేలుకోరుతూ యాక్సిస్ బ్యాంక్ అకౌంట్లు
- పథకం కింద రూ.కోటి బీమా కవరేజీ
- తక్కువ ప్రీమియంతో మేలైన ఆరోగ్య భీమా

పెద్దాపురం (చైతన్య రథం):మున్సిపల్ కార్మికులు, వారి కుటుంబాలకు సంక్షేమం, భద్రత అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్దాపురంలో పర్యటించిన ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం ప్రమాద, ఆరోగ్య బీమా పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. పట్టణాభివృద్ధి శాఖ - ఆక్సిస్ బ్యాంక్ సంయుక్తంగా ఈ పథకాన్ని అమలు చేసేలా ఒప్పందం కుదిరింది. ఈమేరకు ఇప్పటికే మున్సిపల్ కార్మికుల శాలరీ ప్యాకేజీ ఖాతాలు ప్రారంభించారు. ఈ కొత్త ఆర్థిక సదుపాయం ద్వారా మున్సిపల్ కార్మికులకు గణనీయమైన భరోసా లభించనుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని 123 అర్బన్ లోకల్ బాడీస్‌లో మొత్తం 55,686 మంది కార్మికులు సేవలందిస్తున్నారు. ఇప్పుడు ఈ స్కీం ద్వారా వీరందరికీ బీమా సదుపాయం లభించనుంది. వీరిలో 39,170 మంది పబ్లిక్ హెల్త్ విభాగంలో ఉండగా, 16,516 మంది ఇతర విభాగాల్లో పనిచేస్తున్నారు. వీరిలో శాశ్వత, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానంలో పని చేస్తున్న వారందరికీ పథకం వర్తించనుంది.

ఇప్పటి వరకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మరణించిన సందర్భాలలో కుటుంబీకులకు పరిహారం రూపంలో ప్రభుత్వం సహాయం అందిస్తోంది. ప్రమాద మరణానికి రూ.5 లక్షలు, సహజ మరణానికి రూ.2 లక్షలు ఇచ్చే విధానం అమలులో ఉంది. ఇప్పుడు ఆక్సిస్ బ్యాంక్‌తో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ద్వారా ఈ ప్రయోజనాలు మరింత విస్తరించాయి. శాశ్వత ఉద్యోగులకు రూ.కోటి వరకు ప్రమాద బీమా, పది లక్షల లైఫ్ కవర్ లభించనుంది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇరవై లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల లైఫ్ కవర్ సదుపాయం ఉంటుంది. అంతేకాకుండా ప్రమాద మరణం జరిగితే పిల్లల చదువు కోసం గరిష్టంగా రూ.8 లక్షల వరకు విద్యా సహాయం అందించనుంది.




దీంతోపాటు తక్కువ ప్రీమియం ద్వారా ఆరోగ్య బీమా అందుబాటులో ఉంది. కుటుంబ సభ్యులతో కలిపి మొత్తంగా రూ.33 లక్షల వరకు ఆరోగ్య బీమా వర్తిస్తుంది. ఇదే కాకుండా మున్సిపల్ కార్మికుల కుటుంబ సభ్యులు మరో జీరో బ్యాలెన్స్ అకౌంట్ తెరిస్తే వారికి రూ.15 లక్షల మేర ప్రమాద బీమా కూడా అందుబాటులోకి వస్తుంది. ఈ పథకం తమకెంతో ఉపయుక్తంగా ఉంటుందని మున్సిపల్ కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.






# పదిగురినీ పలకరిస్తూ..
# ప్రజలకు అభివాదం చేస్తూ..
## - స్వచ్ఛతా ర్యాలీలో సీఎం చంద్రబాబు

పెద్దాపురం (చైతన్య రథం): కాకినాడ జిల్లా పెద్దాపురంలో పర్యటించిన సీఎం చంద్రబాబు అక్కడ ఏర్పాటుచేసిన స్వచ్ఛతా ర్యాలీలో ప్రజలకు దగ్గరకు తీసుకున్నారు. ర్యాలీకి హాజరైన, మద్దతుగా హాజరైన ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ ముందుకు సాగారు. వారి సమస్యలు తెలుసుకుంటూ, అవసరమైన చర్యలు చేపట్టాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశిస్తూ ర్యాలీని రక్తికట్టించారు. పర్యటనలో ఒకచోట ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. స్వచ్ఛతా ర్యాలీలో భాగంగా చంద్రబాబు బ్యానర్ పట్టుకొని ప్రదర్శనలో నడుస్తుంటే.. మిరపకాయల వీధిలోకి ప్రవేశించిన సీఎం స్థానికులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. భద్రతాచర్యల్లో భాగంగా పోలీసులు వీధుల్లో పహారా ఉన్నారు. శ్రీ సీతారామాంజనేయ భక్త సమాజం సభ్యులు ఇంటి గేటు లోపలి నుంచి చంద్రబాబుకు అభివాదం చేశారు. ఈ సమయంలో అక్కడ ఆగిన చంద్రబాబు.. భద్రతా సిబ్బందికి చెప్పి వారందర్నీ బయటకు రప్పించారు. అందరికీ నమస్కరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుంచి ముందుకు సాగిపోయారు. సీఎం స్వయంగా పిలిచి పలకరిస్తారని అనుకోలేదని శ్రీ సీతారామాంజనేయ భక్త సమాజం సభ్యులు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు.

# మన కష్టమే మన బలం!



- ఈస్థాయికి రావడానికి పడిన కష్టాన్ని విస్మరించొద్దు
- వైసీపీ ప్రతిపక్షం కాదు.. విషవృక్షం
- ఫేక్ ప్రచారాలే.. ఆ పార్టీ రాజకీయ సిద్ధాంతం
- వాళ్లే వివాదం సృష్టించి.. ప్రభుత్వంపై రాళ్లేస్తారు
- సమర్ధంగా తిప్పికొట్టకుంటే పార్టీకి, రాష్ట్రానికి నష్టం
- ప్రజలకు అర్ధమయ్యేలా వాస్తవాలు వివరించాలి
- అందుకు, నేతలు నిత్యం ప్రజల్లోనే ఉండాలి
- అధికారంలో ఉన్నామని మౌనం వహిస్తే ప్రమాదం
- సాధించిన ప్రగతి, సంక్షేమాన్ని ప్రజలకు చెప్పాలి
- సెప్టెంబరు 6న 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' నిర్వహిద్దాం
- పార్లమెంట్ కమిటీల నియామకంలో పారదర్శకం ముఖ్యం
- కమిటీ నియామకంలో సోషల్ రీయింజనీరింగ్
- టీడీపీ జాతీయాధ్యక్షుడు, సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- పార్లమెంట్ కమిటీల ఏర్పాటుపై మొదలైన కసరత్తు

అమరావతి (చైతన్య రథం): తెదేపా పార్లమెంట్ కమిటీలపై పార్టీ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ కమిటీల ఏర్పాటుకు ఇప్పటికే ముగ్గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షుడితోపాటు ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధులు, కార్యనిర్వాహక కార్యదర్శులు, కార్యదర్శులు.. ఇలా మొత్తం 34మంది సభ్యులతో ఒక్కో పార్లమెంట్ కమిటీ ఏర్పాటు కానుంది. కార్యాలయ కార్యదర్శి, సోషల్ మీడియా, మీడియా కార్యదర్శులకూ ఇందులో స్థానం కల్పించారు. అదేవిధంగా 28మందితో పార్లమెంట్‌స్థాయిలో అనుబంధ విభాగాల కమిటీలపైనా అభిప్రాయాల సేకరణ చేయనున్నారు. వివిధ సామాజిక వర్గాలకు సంబంధించి పార్లమెంట్ స్థాయిలో 54 సాధికార సమితిలు ఏర్పాటు కానున్నాయి. పార్లమెంట్ పరిధిలోని పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, నీటి సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, మార్కెట్ యార్డు చైర్మన్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీల అభిప్రాయాలను త్రిసభ్య కమిటీ తీసుకోనుంది. వీటిపై చర్చించేందుకు త్రిసభ్య కమిటీల్లోని 75 మంది నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. 'అధికారంలోకి వచ్చిన తరవాత అనేక సవాళ్లు ఎదుర్కొన్నాం. గత ప్రభుత్వం నాశనం చేసిన వ్యవస్థలను చక్కదద్ది.. సంక్షేమాన్ని అమలు చేస్తున్నాం. అభివృద్ధి ఆగకుండా చూస్తున్నాం. ఎన్నికల ముందు ప్రకటించినట్టే.. సూపర్ సిక్స్‌ను అమల్లోకి తీసుకొచ్చి.. సూపర్ హిట్ చేశాం. మ్యానిఫెస్టోలో ఇచ్చిన అనేక హామీలు ఇప్పటికే నెరవేర్చాం. పథకాలు సకాలంలో అమలు వల్ల ప్రజల నుంచి మంచి స్పందన వస్తుంది. ప్రతి వర్గానికి ఏదోక లబ్ది చేకూర్చాం. ఏడాది కాలంలో ఇన్ని పనుల చేయడం గొప్ప ముందడుగు భావించాలి. వైసీపీ సోషల్ మీడియా తప్పుడు ప్రచారం చేస్తూనే ఉంది. వాళ్లు ఫేక్ ప్రచారాలనే రాజకీయ సిద్ధాంతంగా పెట్టుకుని రోజువారీ రాజకీయాలు చేస్తున్నారు. ప్రజల సమస్యలు, ప్రజల ప్రయోజనాలు వాళ్లకు అనవసరం. వాళ్లకు కావాల్సింది.. రాద్ధాంతం.. తప్పుడు ప్రచారం.. మంచిపై చర్చ జరగకుండా చూడడం. నిత్యం తప్పుడు ప్రచారంతో ప్రభుత్వ పథకాలపై, మంచి కార్యక్రమాలపైనా చర్చ జరగకుండా చేస్తున్నారు. అమరావతి మునిగిపోయింది. ప్రకాశం బ్యారేజ్ గేట్లు కొట్టుకుపోయాయంటూ అనేక తప్పుడు ప్రచారాలు సాగిస్తున్నారు. సింగయ్యను చంపేసి దాన్నీ ప్రభుత్వంపై నెట్టే ప్రయత్నం చేశారు. లో లెవల్ పొలిటికల్ పార్టీ చేసే చిల్లర రాజకీయాలు వైసీపీ చేస్తోంది. వాళ్లే వివాదం సృష్టించి... వాళ్లే క్రైంచేసి మళ్లీ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. అర్హుల పింఛన్ల తొలగించలేదు. కానీ వైసీపీ ప్రచారం మాత్రం లక్షల పింఛన్లు తొలగించినట్టు సాగుతోంది. వైసీపీ ప్రతిపక్షం కాదు, విష వృక్షం. తప్పుడు ప్రచారాలతో నిత్యం వాళ్ల రాజకీయాలు సాగుతున్నాయి. ఈ పరిస్థితులను మనం సమర్ధంగా ఎదుర్కోవాల్సి ఉంది. ప్రజలకు వాస్తవాలు చెబుతూనే ఉండాలి. వైసీపీ విధానాలను, కుట్రలను ఉదాహరణలతో చెపితే ప్రజలు అర్ధం చేసుకుంటారు. గెలిచాం, అధికారంలో ఉన్నామని తప్పుడు ప్రచారాలపై మౌనంగా ఉండటం పార్టీకి, ప్రభుత్వానికీ ప్రమాదం. సంక్షేమ పథకాలపై చర్చ జరగకూడదనేది వైసీపీ ప్రధాన లక్ష్యం. కానీ చేసిన మంచిపై మనం ప్రజలకు నిత్యం వివరిస్తూనే ఉండాలి. సెప్టెంబర్ 6న అనంతపురంలో 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' నిర్వహిద్దాం. ప్రజల్లో ఉన్న సానుకూలతను పెంచుకునేలా పార్టీ నేతలు ప్రజల్లో తిరగాలి. వారితో మమేకమవ్వాలి. పార్టీపై ఫోకస్ పెట్టి బలోపేతం చేసుకోవాలి. తెలుగు దేశం పార్టీ సంస్థాగతంగా చాలా బలంగా ఉంటుంది. అనేక సవాళ్లను ఎదుర్కొని, అనేక పోరాటాలు చేశాం కనుకే.. ఈరోజు ఈ స్థానంలో ఉన్నాం. పార్టీని రీ ఆర్గనైజ్ చేశాం. రీ స్ట్రక్చర్ చేశాం. యువతకు అవకాశాలు ఇస్తున్నాం. తెలుగుదేశం సిద్దాంతం చాలా బలమైనది.. విశిష్టమైనది. అందుకే ఇన్నేళ్లుగా ప్రజాదరణ పొందుతోంది. సంస్థాగతంగా బలమైన, అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ మన తెలుగు దేశం' అంటూ చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

'పార్టీలో ప్రతి ఒక్కరూ చాలా బాధ్యతగా ఉండాలి' అని సూచించారు. 'ప్రభుత్వంలో ఉన్నప్పుడు పార్టీ నేతలు మరింత బాధ్యతగా ఉండాలి. ఎన్నో పోరాటాలు చేసి నేడు మనం ఇక్కడికి వచ్చాం. గత ఐదేళ్లు అనేక సవాళ్లను ఎదుర్కొని నిలబడ్డాం అనేది మర్చిపోవద్దు. పార్టీ ఇమేజ్‌ను, ప్రభుత్వ ఇమేజ్‌ను పెంచేలా నేతల తీరుండాలి. పార్టీపై ఫోకస్ పెట్టాను. పార్టీలో కింది స్థాయినుంచి పైవరకు బలమైన స్ట్రక్చర్ ఏర్పాటు చేస్తున్నాం. పార్లమెంట్ కమిటీల నియామకం అత్యంత పాదర్శకంగా, పకడ్బందీగా జరగాలి. కమిటీ నియామకంలో సోషల్ రీయింజనీరింగ్ జరగాలి. అన్ని వర్గాలకు, బలమైన నేతలకు అవకాశం ఇవ్వాలి. మొహమాటాలకు పోయి డమ్మీలు, వీక్‌గా ఉండే వాళ్లను పెడితే ప్రభుత్వం, పార్టీ నష్టపోతాయి. ప్రభుత్వంలో ఉన్నాం కదా అని అలసత్వం తగదు. పార్టీ కమిటీలు బలంగా, యాక్టివ్‌గా ఉండాల'ని చంద్రబాబు నాయుడు సూచించారు.



# స్వచ్ఛ ఆలోచనతోనే స్వర్ణాంధ్ర సాధ్యం

- ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు పరిశుభ్రతే కీలకం
- పెద్దాపురంలో మ్యాజిక్ డ్రెయిన్స్ పరిశీలించిన సీఎం చంద్రబాబు

పెద్దాపురం (చైతన్య రథం): మన ఇంటి పరిసరాలనుంచే పరిశుభ్రత మొదలుపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తనుంచి సంపద సృష్టించే మార్గాలను ప్రభుత్వం అన్వేషిస్తోందన్నారు. స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పెద్దాపురంలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్థానికంగా ఏర్పాటు చేసిన మ్యాజిక్ డ్రెయిన్స్‌ను పరిశీలించారు. ఇళ్లనుంచి వచ్చే మురుగునీటిని ఏవిధంగా మ్యాజిక్ డ్రెయిన్ ద్వారా బయటకు పంపుతున్నారో ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇళ్లలోని న్యూస్ పేపర్లు, ఇతర పనికిరాని వస్తువులను తీసుకుని వాటికి బదులుగా నిత్యావసర సరుకులు అందిస్తున్న మొబైల్ వ్యాన్‌ను పరిశీలించారు. ఏ వస్తువులకు కిరాణా సరుకులను ఎన్ని ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఇళ్లలోని



వస్తువులను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండొచ్చన్నారు. పారిశుధ్య కార్మికుల సంక్షేమంలో భాగంగానే ప్రమాద, ఆరోగ్య బీమా పథకాన్ని తీసుకొచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు.

### దుర్గాప్రసాద్, శానిటేషన్ సూపర్ వైజర్

మ్యాజిక్ డ్రెయిన్స్‌వల్ల నీరు ఎప్పటికప్పుడు ఇంకిపోతుంది. భారీ వర్షాలు వచ్చినా ఇబ్బంది ఉండదు. మురుగు నీరు నిల్వ ఉండని కారణంగా దోమల బెడదను చాలావరకూ నివారించవచ్చు. ఈ డ్రెయిన్స్ రెండు అడుగుల లోతుతో ఏర్పాటు చేశాం. రూ.65 వేలతోనే నిర్మాణం చేపట్టాం. వారానికి రెండుసార్లు పైపులు శుభ్రం చేస్తే సరిపోతుంది. పారిశుధ్య కార్మికులకు ప్రమాద, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

### స్థానికులతో ముచ్చటించిన సీఎం

మ్యాజిక్ డ్రెయిన్ల పరిశీలన అనంతరం ముఖ్యమంత్రి పారిశుధ్య కార్మికుల డ్రస్ వేసుకున్నారు. అనంతరం సంక్షేమ పథకాల అందుతున్న తీరుపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం అందిందా? అని స్కూల్ విద్యార్థులను స్వయంగా అడిగారు. దీంతో వారు డబ్బులు అకౌంట్లో జమ అయ్యాయని తెలిపారు. అనంతరం స్థానిక మహిళలు, చిన్నారులతో సీఎం చంద్రబాబు ఉత్సాహంగా సెల్ఫీలు దిగారు.








## నేతల విగ్రహాలను అవమానిస్తే కఠిన చర్యలు: సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): కైకలూరులో వంగవీటి మోహన్‌రంగా విగ్రహంపట్ల గుర్తుతెలియని దుండగులు దుశ్చర్యకు పాల్పడటాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండిలో మోహన్ రంగా విగ్రహాన్ని అవమానపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచనలు జారీ చేశారు.

అభిమానుల మనోభావాలు దెబ్బతినేలా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడేవారిపట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఘటనలో నిందితులను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు.

నేతల విగ్రహాలపట్ల అవమానకర చర్యలకు పాల్పడేవారికి గట్టి గుణపాఠం చెప్పేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## సురవరం మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది

### సంతాపం ప్రకటించిన సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): కమ్యూనిస్టు పార్టీ అగ్రనేత సురవరం సుధాకర్‌రెడ్డి మృతిపై ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం ప్రకటించారు. ఆయన మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని వ్యాఖ్యానించారు. అను నిత్యం ప్రజల గురించి ఆలోచించే సుధాకర్‌రెడ్డి లేరంటే నమ్మలేకపోతున్నట్టు చెప్పారు. 'సమకాలీన రాజకీయ నాయకుడిగా ఆయనతో కలిసి పనిచేసిన రోజులు గుర్తొస్తున్నాయి. కమ్యూనిస్టు పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి సీపీఐ జాతీయ కార్యదర్శి స్థాయికి చేరారు. ఏ పదవిలో ఉన్నా విలువలతో రాజీపడకుండా పని చేశారు. సురవరం సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నా" అని చంద్రబాబు ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.



### సురవరం సేవలు చిరస్మరణీయం: మంత్రి నారా లోకేష్

సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి మృతి బాధాకరమని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ విచారం వ్యక్తం చేశారు. ఆయనకు హృదయపూర్వక నివాళులు అర్పిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. విద్యార్థి సంఘ నేత నుంచి రాజకీయ నేతగా జీవితాంతం ప్రజా ఉద్యమాలలో కొనసాగిన సురవరం సుధాకర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని మంత్రి లోకేష్ కొనియాడారు.

## తెలుగుజాతి సాహసానికి ప్రతీక.. టంగుటూరి

### - సీఎం చంద్రబాబు ఘన నివాళి



అమరావతి (చైతన్య రథం): తెలుగు వారిలో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిన ధీరోదాత్తుడు, త్యాగధనుడు, తెలుగుజాతి సాహసానికి ప్రతీక అయిన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఘన నివాళి అర్పించారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రగతికి బాటలు వేసిన ప్రకాశం పంతులు దేశభక్తుడని, ఆయన సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### ఆంధ్రకేసరి ఆశయసాధనకు కృషి: మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఘన నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చూపిన తెగువ, ధైర్యం నిరుపమానం అని కొనియాడారు. సైమన్ గో బ్యాక్ అంటూ బ్రిటీష్ వారి తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచి ఆంధ్రకేసరిగా పేరు గడించారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు విశేష కృషిచేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషిచేద్దామని పిలుపు ఇచ్చారు.









స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక ప్రాంగణానికి హాజరయ్యేముందు ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. రీ–సైక్లింగులో భాగంగా చేపడుతున్న ఉత్పత్తుల గురించీ ఆరా తీశారు. రీ–సైక్లింగ్ ఉత్పత్తులు చేసే కంపెనీలను సర్క్యులర్ ఎకానమీలో భాగంగా ప్రోత్సహించాలని చంద్రబాబు ఆదేశించారు. తొమ్మిదో తరగతి విద్యార్థినులు రూపొందించిన ప్రాజెక్టును పరిశీలించిన ముఖ్యమంత్రి, డ్రై వేస్ట్, ప్లాస్టిక్ వేస్ట్, మెటల్ వేస్ట్‌గా చెత్తను వేరుచేసేలా ప్రాజెక్టు రూపొందించిన విద్యార్థినులను అభినందించారు. అలాగే, సముద్రపు నాచుతో చేసే ఉత్పత్తుల స్టాల్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి, ఏయే రకాలను ఉత్పత్తులు చేపట్టారంటూ క్షుణ్ణంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. బయోడిజీల్, కాస్మోటిక్స్‌వంటి ఉత్పత్తులను తయారు చేస్తున్నట్టు నిర్వాహకులు చెప్పడంతో అభినందించారు. సముద్రపు నాచుతో మహిళలకు ఉపాధి కల్పించే అంశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు.. తన ఆలోచనను పంచుకున్నారు. ఈమేరకు శిక్షణ కల్పిస్తున్నామని సైతం సీఎం చంద్రబాబు వివరించారు. అదే సమయంలో.. శ్రీకాకుళం జిల్లాలో సముద్రపు నాచుతో ఉత్పత్తులు చేపట్టే విషయంలో శిక్షణ పొందిన మహిళలతో వర్చువల్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. తమకు ఉపయోగపడే చాలా కార్యక్రమాలు చేపడుతున్నారని సీఎంకు ఈ సందర్భంగా మత్స్యకార మహిళలు ధన్యవాదాలు తెలిపారు.


















చైతన్యరథం

## దేశ రాజధానిలో నేడు, రేపు

# ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్

### - హాజరుకానున్న స్పీకర్ అయ్యన్న, ఢిల్లీ చేరిక



న్యూఢిల్లీ (చైతన్యరథం): దేశ రాజధానిలో జరగనున్న ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శనివారం ఢిల్లీకి చేరుకున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ సదస్సును ప్రారంభిస్తారు. ఈ నెల 24, 25 తేదీలలో రెండు రోజులపాటు నిర్వహించనున్న ఈ సమావేశానికి దేశంలోని వివిధ రాష్ట్రాల శాసనసభ స్పీకర్లు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడుని ఢిల్లీ అసెంబ్లీ డిప్యూటీ సెక్రటరీ నీరజ్ అగర్వాల్ సాదరంగా ఆహ్వానించి, స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేస్తూ ఢిల్లీ అసెంబ్లీ తరపున శుభాకాంక్షలు తెలిపారు.

దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభల పాత్ర, శాసనసభ్యుల బాధ్యతలు, పార్లమెంటరీ ప్రమాణాల బలోపేతం వంటి పలు అంశాలపై ఈ కాన్ఫరెన్స్‌లో చర్చలు జరగనున్నాయి. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని, శాసన వ్యవస్థకు సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేయనున్నారు.

# వరద సమస్యలకు శాశ్వత పరిష్కారం



- ముంపు బాధితులకు మంత్రి నిమ్మల హామీ
- లంక గ్రామాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా
- రూ.23 కోట్లతో కనకాయలంక వంతెన
- వరద గ్రామాల్లో మంత్రి పర్యటన

పాలకొల్లు (చైతన్యరథం): గోదావరి ముంపు ప్రాంతాల సమస్యల శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు. గోదావరి లంక గ్రామాల ప్రజలకు ఓటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, వరదల సమయంలో భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

శనివారం పాలకొల్లు నియోజకవర్గంలో గోదావరి వరద ముంపునకు గురైన కనకాయలంక, పెదలంక గ్రామాల్లో కూటమి నాయకులతో కలిసి మంత్రి నిమ్మల పర్యటించారు. ఆయా గ్రామాలకు పడవపై వెళ్లి వరద నీటిలో నడుస్తూ వెళ్లి గ్రామస్థులను పలకరించి వారి ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో వరదల్లోస్తే ఏరియల్ సర్వే పేరుతో గాలిలో చేసిన వాగ్దానాలు గాలిలోనే కలిసిపోయాయని విమర్శించారు. నేడు కూటమి ప్రభుత్వంలో చిన్నపాటి వరదొచ్చినా, గడపకు నీరు తాకకుండానే సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితుల ఇబ్బందులు తెలుసుకుంటున్నారన్నారు. గత పనిచేయలేని ప్రభుత్వానికి నేడు పనిచేసే ప్రభుత్వానికి తేడా ఇదేనన్నారు. వరద సమయంలో కనకాయలంక కాజ్‌వే ముంపుతో రాకపోకల నిలిచి ఎదురయ్యే ఇబ్బందులను శాశ్వతంగా తొలగేలా రూ 23 కోట్లతో వంతెన మంజూరయిందని, గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా వంతెన పనులకు త్వరలో టెండర్లు పిలిచి పనులు అప్పగిస్తామని చెప్పారు. వరద ముంపు గ్రామాల ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ యంత్రాంగానికి ఆదేశాలు ఇచ్చారు. ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేస్తూ వరద నష్ట నివారణకు కృషి చేస్తున్నామన్నారు.

వరద ముంపు బాధిత గృహాలను గుర్తించాలని అక్కడున్న అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో వరద నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి రామానాయుడు తెలిపారు. వరద ముంపు గ్రామాల్లో అంటు రోగాలు, విష జ్వరాలు వ్యాపించకుండా వైద్య శిబిరాల ద్వారా అవసరమైన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు.

# ఒకే ఇంట్లో ముగ్గురికి టీచర్ ఉద్యోగాలు

### - భార్యాభర్తలకు జిల్లా మొదటి ర్యాంక్
### - అదే ఇంట్లో ఆడబిడ్డకు 20వ ర్యాంక్

కడప (చైతన్యరథం): మెగా డీఎస్సీలో కడప నగరానికి చెందిన ఒకే కుటుంబంలో ముగ్గురికి టీచర్ ఉద్యోగాలు వచ్చాయి. ఇటీవల నిర్వహించిన డీఎస్సీ పరీక్షల ర్యాంకులను శుక్రవారం విడుదల చేసిన విషయం తెలిసిందే. సయ్యద్ సనావుల్లా ఇప్పటికే ఉర్దూ ఎస్‌జీటీ టీచర్‌గా చాపాడు మండలంలో పని చేస్తుండగా, తాజా డీఎస్సీలో ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ – ఫిజిక్స్ (హై స్కూల్ టీచర్)లో జిల్లా ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. ఆయన భార్య నజీహా కరీమ్ ఇంట్లో ఇద్దరు పిల్లల్ని చూసుకుంటూనే డీఎస్సీకి ప్రిపేర్ అయింది. 84.07 మార్కులతో ఎస్‌జీటీ ఉర్దూ విభాగంలో జిల్లా ఫస్ట్ ర్యాంక్ తెచ్చుకుంది. అలాగే, ఆయన చెల్లి సయ్యద్ రేష్మ కూడా ఉర్దూ ఫస్ట్ ర్యాంక్ ఈడబ్ల్యూఎస్ విభాగంలో జిల్లాలో 20 ర్యాంక్ తెచ్చుకుంది. మొత్తానికి ఒకే ఇంట్లో ముగ్గురికి ప్రభుత్వ ఉద్యోగాలు రావడంతో బంధు మిత్రులు పెద్ద ఎత్తున అభినందనలు తెలుపుతున్నారు. విషయం తెలుసుకున్న చాపాడు ఎంఈఓ రవి తన మండలంలో పని చేస్తున్న సనావుల్లాను శనివారం ప్రత్యేకంగా అభినందించారు.

# చంద్రబాబుకు వెంకటరమణ స్వాగతం



పెద్దాపురం (చైతన్యరథం): పెద్దాపురం నియోజకవర్గంలో 'స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత చంద్రబాబుకు పెద్దాపురం నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకటరమణ సాదర స్వాగతం పలికారు. శనివారం పెద్దాపురంలో హెలీప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా చంద్రబాబును కలిసిన వెంకటరమణ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. పెద్దాపురం నియోజకవర్గ పరిస్థితిపై చంద్రబాబు నాయుడుకి వెంకటరమణ వివరించారు. నియోజకవర్గ పరిశీలకుడిగా వెంకటరమణ సేవలను ఈ సందర్భంగా చంద్రబాబు అభినందించారు.

# బ్రాహ్మణుల సంక్షేమానికి కృషిచేస్తా



- ప్రైవేట్ దేవాలయాలు, అర్చకులను ఆదుకుంటాం
- బ్రాహ్మణుల స్థితిగతులను మెరుగుపరిచేందుకు సలహాలు, సూచనలతో రండి
- ఇకపై శాలువాలు, బొకేలు తీసుకురావొద్దు... ఆశీర్వచనాలు చాలు
- బ్రాహ్మణ సంఘాల నేతలతో బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్

అమరావతి (చైతన్యరథం): బ్రాహ్మణుల సంక్షేమానికి అన్ని విధాలా కట్టుబడి ఉంటానని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ అన్నారు. రాష్ట్రంలోని వివిధ బ్రాహ్మణ సంఘాలు శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుచ్చి రాంప్రసాద్‌ను కలిశారు. బుచ్చి రాంప్రసాద్ గత కొన్నిరోజులుగా టీడీపీ బ్రాహ్మణ సాధికార కమిటీ ఆధ్వర్యంలో బ్రాహ్మణులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకుంటున్నారు. ఈ క్రమంలోనే తనను కలిసిన బ్రాహ్మణ సంఘాల నేతలతో బుచ్చిరాంప్రసాద్ మాట్లాడుతూ బ్రాహ్మణుల మేలు చేసే విషయాలపై, నూతన ఆలోచనలపై ఎప్పుడైనా తన దగ్గరకు వచ్చి సలహాలు సూచనలు ఇవ్వవచ్చని తెలిపారు. ఏపీబీఎస్ఎస్ఎస్ ప్రతినిధులు మాట్లాడుతూ.. గ్రామాల్లో విరాళాలతో 5, 6 గుడులు కడుతున్నారు.. కానీ వాటి నిర్వహణ కష్టమవుతోంది. ధూప, దీపారాధన కూడా సరిగా జరగడం లేదని బుచ్చి రాంప్రసాద్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందిస్తూ ప్రైవేట్ దేవాలయాలను, వాటిలో పనిచేస్తున్న అర్చకులను ఆదుకునే బాధ్యత తనదని బుచ్చి రాంప్రసాద్ హామీ ఇచ్చారు. తాను పదవి దిగేలోపు బ్రాహ్మణులకు జీవిత బీమా కల్పించడంతో పాటు.. వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులను మెరుగుపరుస్తానని భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా బ్రాహ్మణులు వేదాశ్వీరచనాలతో బుచ్చి రాంప్రసాద్‌ను సత్కరించారు. ఇకపై తన వద్దకు వచ్చే వారు శాలువాలు, బొకేలతో రావొద్దని, ఆశీర్వచనాలు ఇస్తేచాలని బ్రాహ్మణులను బుచ్చి రాంప్రసాద్ కోరారు. అనంతరం ఆంధ్రకేశరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఏపీబీఎస్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మ, రాష్ట్ర కోశాధికారి పులిబాక ప్రసాద్, అర్చకులు, బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతతో స్వర్ణాంధ్ర చంద్రబాబు ఆశయం

- ❑ పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం
- ❑ చెత్త నుంచి సంపద కేంద్రాలు పునరుద్ధరిస్తాం
- ❑ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- ❑ మచిలీపట్నంలో స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ

మచిలీపట్నం(చైతన్యరథం): స్వచ్ఛత సాధనతో స్వర్ణాంధ్ర సాధించటం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం ఉదయం మచిలీపట్నం మండలంలోని పోతేపల్లి గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వర్షాకాలంలో పరిశుభ్రత అనే ఇతివృత్తంతో జరిగిన అవ గాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలసి పాల్గొన్నారు. గ్రామంలోని మురుగు కాలువల్లో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేశారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆంజనేయ స్వామి గుడి సమీపంలో ఏర్పాటు చేసిన సభలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ముఖ్యమం త్రి గతంలో 1994 నుంచి 2004 వరకు పరిశు భ్రత పచ్చదనం కార్యక్రమాన్ని ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యమ స్ఫూర్తితో చేపట్టి పారిశుధ్య కార్యక్రమాలను, పచ్చదనం పెంచే కార్యక్రమాలను పెద్దఎత్తున చేశారన్నారు. నేడు రాష్ట్రంలో మరుగుదొడ్లు లేని ఇల్లు లేదంటే ఆ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుం దన్నా రు. గత సంవత్సరం



నగరంలోని జాతీయ కళాశాల సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్‌తో అనారోగ్యం పాలయ్యారు..తమ ప్రభుత్వం వచ్చాక ఆ డంపింగ్ యార్డ్‌లో ఇప్పటివరకు దాదాపు 75 శాతం శుభ్రం చేశామన్నారు. ఇంకా 25 శాతం వచ్చే అక్టోబర్ గాంధీ జయంతి నాటికి శుభ్రం చేసి అక్కడ ఒక పార్కులా అభి వృద్ధి చేస్తామన్నారు.

***చెత్త నుంచి సంపద కేంద్రాల పునరుద్ధరణ***

గత ప్రభుత్వం గ్రామాల్లో మూసివేసిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను పునరుద్ధరిస్తామన్నారు. నగర పాలక సంస్థకు 2 కోట్లతో 2 కాంప్యాక్టర్లను కొనుగోలు చేశామని, వాటితో రోజుకు 90 టన్నుల చెత్తను తొలగించే అవకాశం ఉందన్నారు. కృష్ణా విశ్వ విద్యాలయం సమీపంలో 13 ఎకరాల స్థలం గుర్తిం చి పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు రైల్వే ట్రాక్ వద్ద మురుగునీటి సమస్య ఉందని దాన్ని పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకొని రాగా వెంటనే మంత్రి స్పందిస్తూ ఈ విషయమై రైల్వే డీఆర్ ఎంతో కూడా మాట్లాడామని పరిష్కార దిశగా ప్రయత్నిస్తు న్నామని, ఇందుకోసం 3 కోట్లతో అంచనాలు రూపొందించా మని త్వరలో కార్యరూపం దాలుస్తుందన్నారు. పాఠశాలకు కావలసిన స్థలం కూడా కేటాయించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

అనంతరం పరిశుభ్రతపై అవగాహన ర్యాలీని ప్రారంభించారు. మంత్రి, జిల్లా కలెక్టర్, అధికారులు గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ మొక్కలు నాటారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేసే షెడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి గ్రామస్తులను, పంచాయతీ అధికారులను అభినందించారు. ఈ సంద ర్భంగా రోజూ పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న 5 మంది కార్మికులు ఎర్రం శెట్టి పార్థసారథి, దాసరి మహేష్, సిద్దిరెడ్డి మల్లేశ్వరరావు, ఈరా దుర్గా రావు, సిద్దిరెడ్డి దుర్గారావులను అభినందిస్తూ మంత్రి, జిల్లా కలెక్టర్, అధికారులు కలిసి శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, డీపీవో జె.అరుణ, జెడ్పీ సీఈవో కే.కన్నమ నాయుడు, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, తహసీల్దారు నాగభూషణం, ఎంపీడీవో వెంకటేశు, డీఎల్‌పీఓ రహంతుల్లా, ఎంఈవో దుర్గాప్రసాద్,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ,మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు విద్యాసాగర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, వివోఏ రామలక్ష్మి పాల్గొన్నారు.

# అన్ని హామీలు అమలు చేస్తున్నాం

- చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం
- పింఛన్లపై వైసీపీ, బ్లూ మీడియా తప్పుడు ప్రచారం
- అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్ ఇస్తాం
- వైసీపీ హయాంలోనే కక్షపూరితంగా పింఛన్లు, రేషన్ కార్డులు తొలగించారు
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- కొండపిలో టీడీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

కొండపి (చైతన్యరథం): ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నామని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పిలుపు ఇచ్చారు. శనివారం ప్రకాశం జిల్లా కొండపిలో టీడీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య,



ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నేతలు నివాళులర్పించారు. అనంతరం మంత్రి డా.స్వామి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ సూపర్ ఫాస్ట్‌గా అమలు చేస్తున్నాం. ఫించన్లు పెంచాం. ఇంట్లో ఎంతమంది విద్యార్థులున్నా అందరికీ తల్లికి వందనం ఇచ్చాం. ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మెగా డీఎస్సీ ఇలా అన్ని హామీలు అమలు చేస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారు. చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కూటమి అభ్యర్థులు గెలవాలి. పించన్లపై వైసీపీ, బ్లూ మీడియా తప్పుడు ప్రచారం చేస్తోంది. ఫించన్ల వెరిఫికేషన్ మాత్రమే జరుగుతోంది. తప్పుడు ధ్రువపత్రాలతో పింఛన్లు తీసుకుంటున్న అనర్హుల పింఛన్లు మాత్రమే తొలగిస్తున్నాం. అర్హత కలిగిన ఏ ఒక్కరి పింఛన్ తొలగించం. అర్హులందరికీ పింఛన్లు ఇస్తాం. వైసీపీ హయాంలోనే కక్షపూరితంగా హౌస్ హెల్డ్ మ్యాప్‌లో వేరే వ్యక్తులను చేర్చి పేదలకు పింఛన్లు, రేషన్ కార్డులు తొలగించారు. వైసీపీ నాయకుల మాదిరి మేం తప్పుడు పనులు చెయ్యం. 2014 – 19 మధ్య చేసిన నీరు– చెట్టు పనుల బిల్లులు విడుదల చేశాం, రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణాలపై కేంద్ర ప్రభుత్వానికి గత వైసీపీ ప్రభుత్వం తప్పుడు నివేదికలు ఇవ్వడం వల్లే కేంద్రం హౌసింగ్ బిల్లులు ఇవ్వలేదు, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంతో మాట్లాడి లబ్ధిదారులందరికీ న్యాయం చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# దోపిడీ దొంగకు పరామర్శలా?



- వైసీపీ నేతలపై ఎమ్మెల్యే చింతమనేని మండిపాటు
- మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి అమాయకుడా..
- పేర్ని నాని, శైలజానాథ్, అప్పిరెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి
- అధికారం ముసుగులో చేసిన అరాచకాలు మరిచారా?

అమరావతి (చైతన్యరథం): వైసీపీ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరిని పరామర్శించేందుకు వచ్చి అవాకులు, చెవాకులు మాట్లాడిన మాజీ మంత్రి పేర్ని నాని, శైలజానాథ్, లేళ్ల అప్పిరెడ్డి, తదితరులు నోరు అదుపులో పెట్టుకోవాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మండిపడ్డారు. దొంగలను ప్రోత్సహించేందుకు వారు వచ్చినట్లుందని ఎద్దేవా చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియాతో చింతమనేని మాట్లాడుతూ... వైసీపీ హయాంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని పేట్రేగిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల ఆస్తుల్ని కాజేశారు. వారికి న్యాయంగా రావాల్సిన డబ్బులు కాజేశారు. జగన్ నీరో చక్రవర్తిలా రాష్ట్రాన్ని పాలించారు. దెందులూరులో గతంలో అబ్బయ్య చౌదరి చేసిన దురాగతాలు అనేకం. నేడు కూటమి ప్రభుత్వానికి వాటన్నింటిపై జవాబు చెప్పాల్సిన సమయం వచ్చింది. రాష్ట్రంలో ఎవరికీ లేని సమస్య దెందలూరులో అబ్బయ్య చౌదరికే ఎందుకు వస్తోంది? అబ్బయ్య చౌదరికి వైసీపీ కుటుంబం అండగా ఉందని చెబుతున్నారు. వైసీపీ కుటుంబమంతా మీ వెంటే ఉంటే బౌన్సర్లను, గూండాలను ఎందుకు తెచ్చుకున్నారు? మేమేం చేశామని మా లెక్కలు తేలుస్తామంటున్నారు? గతంలో మేం ఏమీ చేయకపోయినా మా లెక్కలు తేల్చారు. ఏ పాపం తెలియనివారిని ఇబ్బంది పెట్టారు. చివరకు దేవాలయానికి వెళ్తున్నా గంజాయి కేసు పెట్టడానికి ప్రయత్నించారు. అనేకచోట్ల తిప్పి ఏం చేయాలో తోచక చివరకు నా ఇంటి వద్దనే దించేసి వెళ్లిన సంగతి మరిచారా పేర్ని నానీ అని చింతమనేని సూటిగా ప్రశ్నించారు.

**తప్పుడు కేసులు మీ నైజం**

చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్‌లపై అబ్బయ్య చౌదరి అనవసరంగా నోరు పారేసుకుంటున్నారు. అబ్బయ్య చౌదరి సత్యహరిశ్చంద్రుడిలా, ఏ మచ్చ లేనివాడిలా నటిస్తున్నారు. అబ్బయ్య చౌదరి చేసిన తప్పుడు పని వల్ల తన భార్యపై కూడా కేసు నమోదయింది. జగన్‌పై 33 కేసులున్నాయి. ఈ 33 లో 11 సీబీఐ పెట్టినవి, ఈడీ 7 కేసులు పెట్టింది. జగన్ ఆర్థిక నేరాలపై కేసులు నమోదయ్యాయి. మా నాయకుడు చంద్రబాబుపై పెట్టిన కేసులన్నీ తప్పుడు కేసులు. మమ్మల్ని ఎదుర్కోలేక వైసీపీ ప్రభుత్వ హయాంలో అణగదొక్కడానికి తప్పుడు కేసులు పెట్టించారు. కొల్లేరులో ఎవరి చేపల చెరువు ఎవరు అనుభవించారో సమాధానం చెప్పాలి? చేపల దొంగ అబ్బయ్య చౌదరి కాదా? మాజీ మంత్రులు కారుమూరి నాగేశ్వర రావు, కన్నబాబుతోపాటు ఉంగటూరు మాజీ ఎమ్మెల్యే వాసుబాబుకు వాస్తవాలు తెలుసు. ఏలూరులో అబ్బయ్య చౌదరి నియమించుకున్న జేపీకి, దూలం నాగేశ్వరరావుకు కూడా తెలుసు. మా గురించి మాట్లాడే నైతిక అర్హత అబ్బయ్య చౌదరికి లేదు. అబ్బయ్య చౌదరి జేబులు కొట్టే వ్యక్తి, చేపలు దొంగతనం చేసే వ్యక్తి. ఆయనను చంపేవారెవరుంటారు. తన ప్రాణానికి హాని ఉందని, బందోబస్తు కావాలని కోరడం హాస్యాస్పదంగా ఉంది. అబ్బయ్య చౌదరి వలస పక్షిలాగా దెందులూరుకు వస్తుంటాడు. అబ్బయ్య చౌదరి లండన్‌లో సాఫ్ట్ వేర్, అమెరికాలో కంపెనీ ఉంది. సంవత్సరానికి మూడు నాలుగు సార్లు దెందులూరుకు వస్తాడు. ఐదారు సార్లు ప్రెస్ మీట్లు పెడతాడు. తరువాత ఆయన దారిన ఆయన వెళ్లిపోతాడు. ఐదేళ్ల పాలనలో వైసీపీ నాయకులు చేసిన నేరాలు, ఘోరాలు అన్నీ ఇన్నీ కావు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నా పీఏని అనవసరంగా కొట్టారు. వైసీపీ హయాంలో శాంతిభద్రతలు క్షీణిస్తే.. కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలు క్షీణించాయనడంలో అర్థంలేదు. అబ్బయ్య చౌదరి తెలుగుదేశం పార్టీలోకి వచ్చినా ఆశ్చర్యపోనవసరంలేదు. వైసీపీ నాయకులు వళ్లు దగ్గరపెట్టుకొని మాట్లాడాలి. పేర్ని నాని "రప్పా... రప్పా" "కన్నుకొట్టాలి, రాత్రిపూట పనైపోవాలి, తెల్లారేపాటికి పని ముగించేయాలి" అని మాట్లాడుతున్నాడు. దీని అర్థం రెచ్చగొట్టడం, విధ్వంసాలు సృష్టించడంకాదా? అరాచక శక్తులు పేట్రేగిపోయేలా ప్రోత్సహిస్తున్నారు. నీతి కబుర్లు చెప్పడం మానుకోవాలని చింతమనేని ధ్వజమెత్తారు.

***చిప్పకూడు తప్పదు***

పోలీసులను అవమానపరచి ఇప్పుడు వారి గురించి మాట్లాడుతున్నారు. గతంలో పేర్ని నాని కారుకు అడ్డుపడ్డారని డీఐజీ, పోలీసులను అనేక దుర్భాషలాడారు. నిన్నగాక మొన్న వైసీపీలోకి వచ్చిన శైలజానాథ్ కూడా నీతులు మాట్లాడుతున్నారు. అబ్బయ్య చౌదరి ఎంతటి మోసకారి వ్యక్తో స్థానికులను అడిగితే తెలుస్తుంది. వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్యాన్ని గుర్తించలేదు. నేడు వ్యవస్థల గురించి మాట్లాడుతున్నారు. పోలీసులను అగౌరవపరిచారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పోలీసుల గౌరవం పెరిగింది. కొల్లేరు రైతులు, అబ్బయ్య చౌదరి మధ్య వివాదం నడుస్తోంది. ఇందులో ఇతరులకు సంబంధం లేదు. మాకు ప్రాణహాని ఉందంటున్నారు. జేబుదొంగలను ఎవరు చంపుతారు? అబ్బయ్య పోలవరం కాల్వ పేరుతో దోచేశాడు. అవన్నీ బయటికి వస్తాయి. అప్పుడు తిన్నదంతా కక్కక తప్పదు. సహచరులు చిప్పకూడు తింటున్నారు. ఆయన కూడా తినక తప్పదు. దొంగకు సాయం చేయాలని చూస్తే మీరు కూడా దొంగలవుతారు జాగ్రత్త అని చింతమనేని హెచ్చరించారు.

# జగన్‌రెడ్డి పాలనలో అక్రమ కేసులు

**- తొలగించాలని బాధితుడి వినతి**

**- ప్రజావినతుల్లో ఫిర్యాదులు**



మంగళగిరి (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వంలో తాను ఐ టీడీపీ పామూరు టౌన్ కో-ఆర్డినేటర్‌గా చురుకుగా పనిచేయ డంతో వైసీపీ నాయకులు తనపై దాడి చేసి రౌడీషీట్ కేసు పెట్టా రని ప్రకాశం జిల్లా పామూరుకు చెందిన షేక్ మస్తాన్‌వలి తెలి పారు. వైసీపీ నాయకులపై ఉన్న రౌడీషీట్ కేసులను కొట్టివేసినప్ప టికీ, తనపై ఉన్న కేసును కొట్టివేయలేదని, దీనిని తొలగించాలని కోరారు. ఈ మేరకు టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన ప్రజావిన తుల్లో ఆయన వినతిపత్రం ఇచ్చారు. ఏపీఈడ బ్ల్యూబీసీ చైర్మన్ కుప్పం రాజశేఖర్ ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జీ అర్జీలు స్వీకరించారు.

**పొలానికి దారి చూపించండి**

1975లో అప్పటి జిల్లా కలెక్టర్ సర్వే నెంబర్ 358లో ఒక ఎకరం భూమిని కేటాయించగా బెజ్జం శ్రీను అనే వ్యక్తి ఆ పొలా నికి దారి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని బాపట్ల జిల్లా అద్దం కి మండలం కలవకూరు గ్రామానికి చెందిన వై.చిన్న వీరయ్య అనే దివ్యాంగుడు ఫిర్యాదు చేశారు. ఈ సమస్యను పరిష్కరించి పొలా నికి దారి చూపించాలని కోరారు.

**రామదూత భూకబ్జాపై ఫిర్యాదు**

నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో రామదూత అనే దొంగ స్వామి ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించారని ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణానికి చెందిన నార్నే వెంకటేశ్వర్లు నాయుడు ఫిర్యాదు చేశారు. ఈ భూములపై విచారణ జరిపి వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు.

**భూకబ్జాపై ప్రశ్నించినందుకు దాడి**

సర్వే నెంబర్ 284/5-2లో ఉన్న 2 సెంట్ల భూమిని టి.మనో హర్, టి.రెడ్డమ్మ, టి.రేవంత్ అనే వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి కట్టడాలు నిర్మిస్తున్నారని చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండ లం మంగళపల్లి గ్రామానికి చెందిన పి.శరత్‌బాబు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని ప్రశ్నించిన తన తల్లి పి.జానకమ్మపై దాడి చేసి వైసీపీ నాయకుల మద్దతుతో చంపుతామని బెదిరించారని ఫిర్యాదు చేశారు.

# ఆంధ్ర యువ సంకల్ప్‌కు శ్రీకారం

- **యువత ప్రతిభకు గ్లోబల్ వేదిక**
- **ప్రతిభను ప్రపంచానికి చాటండి**
- **డిజిటల్ మారథాన్‌లో పాల్గొనండి**
- **యువతకు మూడు థీమ్‌లలో పోటీలు**
- **ప్రతి దానిలో టాప్ 3 వీడియోలు**
- **విజేతలకు నగదు బహుమతులు**
- **ఆంధ్ర యూత్ బ్రాండ్ అంబాసిడర్ ఎంపిక**
- **రేపటి నుంచి క్యాంపెయిన్‌కు సిద్ధం**
- **మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**




విజయవాడ (చైతన్యరథం): అంతర్జాతీయ యువ దినోత్సవం పురస్కరించుకుని యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో యువత కోసం ఒక అద్భుతమైన వేదిక సిద్ధమైంది. యువత ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తూ యువతను వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా చేసుకుని మన రాష్ట్ర యువతను, కొత్త ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర యువ సంకల్ప్ 2025 పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. మన రాష్ట్ర యువతలోని సృజనాత్మకత, ఆవిష్కరణ, ప్రతిభ ప్రపంచ స్థాయిలో ప్రతిధ్వనిం చేందుకోసం యువ నాయకులు నారా లోకేష్ యూట్యూబ్ అకా డమీతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ఆధారంగా డిజిటల్ మారథాన్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సులభమని పేర్కొన్నారు. సంబంధిత పోస్టర్లలో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఆంధ్రాయువసంకల్ప్.కామ్‌లో పేరు నమోదు చేసి వీడియో లింక్ రూపంలో మీ ప్రతిభను అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 10 వరకు ఈ క్యాంపెయిన్ కొనసాగు తుందని తెలిపారు. యువత తమ ప్రతిభను మూడు విభిన్న థీమ్ లలో ప్రదర్శించవచ్చునని తెలిపారు. ప్రతి థీమ్‌లో టాప్ 3 వీడి యోలు ఎంపిక చేయబడతాయి. విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులతో పాటు ప్రతిష్ఠాత్మక సర్టిఫికెట్ ప్రదానం చేయబడుతుంది. అంతేకాక, ఆంధ్ర యూత్ బ్రాండ్ అంబాసిడర్ 2025గా ఎంపిక చేయబడతారు, ఆంధ్రా యువ సంకల్ప్ 2025 డిజిటల్ మారథాన్ ద్వారా యువత ఆలోచనలు, కలలు, క్రియే టివిటీ ప్రపంచానికి తెలిపేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువతకు ఆహ్వానం పలికారు.

**మూడు విభిన్న థీమ్‌లు**

1)#youth respon sibilities(Social Responsibilities & Family Relation ships, 2)#fityouthap (Fitness, Lifestyle, Sports & Nutrition) 3) #smartyouth ap(artificial Intelligence& Digital Inno vation)

**టెక్నాలజీ వినియోగంలో అర్థవంతమైన మార్గాలు, తప్పనిసరిగా ఉపయోగించాల్సిన**

**హ్యాష్‌ట్యాగ్స్:** #andhrayuvasankalp2k25, #viksitBharat2047, youthministerap, #internationalyouthday, #smart yout hap, #swarnaandhra 2047, #youth iconnaralokesh

# చిరస్మరణీయుడు ప్రకాశం పంతులు

**ఆయన అడుగుజాడల్లో నడవాలి - జయంతి సందర్భంగా టీడీపీ నివాళి**



మంగళగిరి (చైతన్యరథం): బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా నిలబ డి వారి తుపాకులకు ఎదురొడ్డిన ధైర్యశాలి టంగుటూరి ప్రకాశం పంతులు తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్‌గా కుడుపూడి సత్తిబాబు, ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జీ, ఏపీఈడబ్ల్యూబీసీ చైర్మన్ కుప్పం రాజశేఖర్ కొనియాడా రు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుక లను టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు సేవలను వారు స్మరించుకున్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు నిరుపేద కుటుంబంలో పుట్టినా, కష్టపడి చదువుకుని బారిస్టర్‌గా ఉన్నత స్థాయికి చేరుకుని దేశానికి ఎనలేని సేవలు అందజేశారు. ఆనాడు బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా సైమన్ కమిషన్‌ను నిరసిస్తూ మద్రా సులో నిర్వహించిన హర్తాళ్‌లో తుపాకీకి ఎదురుగా నిలబడి "ఆంధ్ర కేసరి" అనే బిరుదు సంపాదించారు. స్వరాజ్య పత్రికను నడిపి బ్రిటీష్ వారి అకృత్యాలను ధైర్యంగా ఎండగట్టి తెలుగు వారిలో, దేశ ప్రజల్లో ఎంతో చైతన్యం తెచ్చారు. దేశ సేవ కోసం తన ఆస్తులను కూడా త్యాగం చేసి గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు..ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా సేవలందించి... తిరుపతి వేంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపనకు, కృష్ణా నదిపై విజయవాడ వద్ద బ్యారేజీ నిర్మాణానికి, సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రకాశం పంతులు అడుగుజాడల్లోనే నడుస్తూ ఆయన స్ఫూర్తిగా సీఎం చంద్రబాబు తెలుగు ప్రజలకు సేవలు అందజేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యదర్శి ఏవీ రమణ, ఆహ్వాన కమిటీ సభ్యులు పరుచూరి కృష్ణ, టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇక ఎవరికీ పెరోల్ లేఖలు ఇవ్వను



- **శ్రీకాంత్ పెరోల్‌కు లేఖ ఇచ్చిన మాట వాస్తవమే**
- **అది తిరస్కరించినట్లు జైలు అధికారులు తెలిపారు**
- **తరువాత 14 రోజులకు పెరోల్ మంజూరయింది**
- **దీనిపై విచారణ జరుగుతోంది**
- **ప్రతీకార రాజకీయాలకు మేము దూరం**
- **సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ గీసిన గీత దాటం**
- **నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి స్పష్టీకరణ**

నెల్లూరు (చైతన్యరథం): భవిష్యత్‌లో ఇకపై ఎవరికీ పెరోల్ కోసం లేఖలు ఇవ్వబోనని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశారు. జీవిత ఖైదు అనుభవిస్తున్న శ్రీకాంత్‌కు పెరోల్ కోసం సిఫార్సు లేఖ ఇచ్చారంటూ కోటంరెడ్డిపై వైసీపీ ఆరోపిస్తున్న నేపథ్యంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరణ ఇచ్చారు. శ్రీకాంత్ పెరోల్ విషయంలో వైసీపీ నేతలతో పాటు ఆ పార్టీ సోషల్ మీడియా తనపై దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. శ్రీకాంత్‌కి పెరోల్ ఇవ్వాలని ఆయన తండ్రి నా దగ్గరకి వస్తే సిఫార్సు లేఖ ఇచ్చాను. వివిధ సమస్యలతో వచ్చే వారికి ఎమ్మెల్యేలు లేఖలు ఇస్తారు. అధికారులు వాటిని పరిశీలించి సమాధానం చెబుతారు. ఈ ఏడాది జూలై 16న పెరోల్‌పై నా లేఖ, గూడూరు ఎమ్మెల్యే సునీల్ లేఖలను తిరస్కరిస్తూ అధికారులు మా ఇద్దరికీ రాత పూర్వక సమాధానం ఇచ్చారు. తరువాత జూలై 30న శ్రీకాంత్‌కు అధికారులు పెరోల్ మంజూరు చేశారు. 16వ తేదీ మా లేఖలని తిరస్కరించిన అధికారులు 14 రోజుల తర్వాత పెరోల్ మంజూరు చేయటం వెనుక ఏం జరిగిందో తెలియాలి. దీనిపై విచారిస్తున్నామని హోం మంత్రి చెప్పారు. లేఖలు ఇవ్వడమే తప్పు అని వైసీపీ అంటోంది. అయితే వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో వైసీపీ ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కిలివేటి సంజీవయ్యలు ఇదే శ్రీకాంత్‌కి లేఖలు ఎలా ఇచ్చారు. ఆ లేఖలు ఆధారం చేసుకుని శ్రీకాంత్‌కి పెరోల్ కూడా ఇచ్చారు. ఇకపై నేను ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం ఎవ్వరికీ పెరోల్ విషయంలో లేఖలు ఇవ్వను. ప్రతి విషయం రాజకీయ నాయకులకి పాఠాలు నేర్పిస్తుంది. నేను రాజకీయాల్లో నిరంతర విద్యార్థిని. ఇదో పాఠంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే కోటంరెడ్డి తెలిపారు.

**మా చేతులు కట్టేసిన సీఎం చంద్రబాబు**

వైసీపీ ప్రభుత్వానికి ఇంకా 18 నెలల అధికారం ఉండగానే నేను ముఖ్యమంత్రి జగన్‌తో విభేదించి ఆ పార్టీ నుంచి బయటకు వచ్చా. ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నట్లుగా నేను దందాలు చేసి ఉంటే నా మీద ఎందుకు చర్యలు తీసుకోలేదు. అప్పటి అధికార వైసీపీ నుంచి 18 నెలల ముందు నేను బయటకి వచ్చినప్పుడు నన్ను, నా కుటుంబ సభ్యులని, మా నాయకులని ఆ పార్టీ వారు ఎలా వేధించారో గుర్తు చేసుకోండి. వారిపై నేను ప్రతీకారం తీర్చుకోవాలంటే చుక్కలు చూపించేవాడిని. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నెల్లూరు రూరల్‌లో వైసీపీ కార్యకర్తలెవరినీ వేధించలేదు. దాడులు చేయలేదు. ఈ విషయంలో రాష్ట్రంలోని అందరు ఎమ్మెల్యేలు, మంత్రులకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కచ్చితమైన ఆదేశాలు ఇచ్చారు. సీఎం చంద్రబాబు మా చేతులు కట్టేశారు. యువనేత, మంత్రి లోకేష్ అంగీకరించరు కాబట్టి సైలెంట్‌గా ఉన్నాం. గీత దాటితే చంద్రబాబు తాట తీస్తారు కాబట్టి వారి ఆదేశాలని తూచా తప్పక పాటిస్తున్నాం. నా వెంట నడిచిన అనేక మంది కార్యకర్తలకి నేనే వ్యక్తిగతంగా ఆర్థిక చేయూతని అందించా. కార్యకర్త భుజంపై చెయ్యి వేసి నవ్వితే సరిపోదు. వారి పరిస్థితి తెలుసుకోవాలి. వైసీపీ నేతలకు నేను చెప్పేదొకటే. ఆరోగ్యకరమైన రాజకీయాలు చేద్దాం. అంతే కాని నన్ను గెలకవద్దు. అవసరం అయితే మీ భాషలోనే ఇంకా పదింతలు మాట్లాడగలమని ఎమ్మెల్యే కోటంరెడ్డి స్పష్టం చేశారు.

# నిడదవోలులో బిజీబిజీగా మంత్రి కందుల దుర్గేష్

## ● పలువురికి మంత్రి దుర్గేష్ పరామర్శ



నిడదవోలు (చైతన్యరథం): నిడదవోలులో శనివారం మంత్రి కందుల దుర్గేష్ బిజీబిజీగా గడిపారు. తొలుత ఉండ్రాజవరంలో ఇటీవల మరణించిన టీడీపీ మండల అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ సోదరుడు సింహాద్రి రామారావు కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సోదరుడితో ఉన్న అనుబంధాన్ని రామకృష్ణ గుర్తుచేశారు. ఆ తర్వాత మంత్రి కందుల దుర్గేష్ స్థానిక ప్రజలను కలిసి సమస్యలపై ఆరా తీశారు. త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనారోగ్య పరిస్థితుల కారణాల దృష్ట్యా పెరవలి మండలం కానూరుకి చెందిన ఓ కుటుంబం మంత్రిని కలవగా అండగా ఉంటానని తెలిపారు. కాకరపర్రుకు చెందిన మరో కుటుంబం దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల కోటాలో పెన్షన్ మంజూరు చేయాలని కోరగా సంబంధిత వివరాలను పరిశీలించి, అధికారులతో చర్చించిన అనంతరం నిబంధనలను మేరకు తప్పకుండా మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం ఇటీవల ప్రమాదానికి గురైన నిడదవోలు పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావుని స్వయంగా వెళ్లి ఆయన గృహంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# స్త్రీ శక్తికి అండగా... ఉచిత ప్రయాణం

## ●ఎమ్మెల్యే శ్రావణ్‌తో కలిసి పెమ్మసాని బస్సు ప్రయాణం



గుంటూరు (చైతన్యరథం): ”కూటమి ప్రభుత్వం ఇటీవలే ప్రారంభించిన “స్త్రీ శక్తి” పథకం ఉపయోగించుకుంటూ ఉచిత ప్రయాణం సాగిస్తున్న మహిళలతో కలిసి ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ బస్సులో శనివారం ప్రయాణించారు. నియోజకవర్గంలోని లాం సెంటర్ నుంచి ప్రారంభమై తాడికొండ సెంటర్ వరకు సాగిన ఈ ప్రయాణంలో పెమ్మసాని ప్రజలతో మమేకమయ్యారు. స్థానిక సమస్యలతో పాటు స్త్రీ శక్తి పథకంపై మహిళలకు ఉన్న అభిప్రాయాన్ని ఈ సందర్భంగా ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాడికొండ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా శిలాఫలకం అభివృద్ధి కోరుతూ ఏర్పడిందంటే అది కేవలం తెలుగుదేశం పార్టీ వేసిన శిలాఫలకమేనని అని గర్వంగా చెప్పగలుగుతున్నాను. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన సూపర్ సిక్స్ హామీలలో ఒకటైన “స్త్రీ శక్తి” ఉచిత బస్సు పథకం సూపర్ హిట్ అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌తో మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# స్వచ్ఛత అనేది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదు

## ● నందిగామలో స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపట్టిన తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): పట్టణంలోని 12వ వార్డులో శనివారం జరిగిన “స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమం స్థానిక ప్రజలలో స్ఫూర్తిని నింపింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వయంగా పాల్గొని, స్వచ్ఛతా ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 12వ వార్డులోని రహదారుల పక్కన కాలువలు తీసి, అక్కడ పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. సౌమ్య స్థానిక ప్రజలతో కలిసి, కాలువల్లోని చెత్తను శుభ్రం చేసి, రహదారులను స్వచ్ఛంగా మార్చేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పరిపాలన సిబ్బంది, స్వచ్ఛ ఆంధ్ర సమితి సభ్యులు మరియు స్థానిక యువత కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... “స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదు, ఇది ప్రతి ఒక్కరి బాధ్యత. మన పట్టణాన్ని, రాష్ట్రాన్ని స్వచ్ఛంగా, అందంగా ఉంచుకోవడం కోసం అందరం కలిసి కృషి చేయాలి. నందిగామ నియోజకవర్గాన్ని స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముందుండేలా చేయడమే నా లక్ష్యం,” అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కాలువల్లోని మురుగు నీరు సజావుగా ప్రవహించేలా చేయడంతో పాటు, రహదారుల పక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం వల్ల పరిసరాలు మరింత శుభ్రంగా, ఆహ్లాదకరంగా మారాయి. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే చొరవ మరియు స్వచ్ఛతా కార్యక్రమంలో ఆమె చూపిన నాయకత్వాన్ని ఎంతగానో ప్రశంసించారు.

# స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం ప్రతి ఒక్కరిది కావాలి : ఎమ్మెల్యే శంకర్

## ●కల్లేపల్లి గ్రామంలో పరిసర ప్రాంతాల పరిశుభ్రతపై అవగాహన



శ్రీకాకుళం (చైతన్యరథం): స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యం ప్రతి ఒక్కరిదీ కావాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రూరల్ మండలం కల్లేపల్లి గ్రామంలో పరిసరాలలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ... దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను పరిశుభ్రమైన రాష్ట్రాల్లో నెంబర్ వన్‌గా నిలపాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే నెలలో మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వివరించారు. నెలకి ఒకటి చొప్పున 12 నెలలకు 12 థీమ్‌లతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను అన్ని నివాసిత ప్రాంతాలు, గ్రామా పంచాయితీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆస్పత్రులు, బస్టాపులు, రైల్వేస్టేషన్లు, పరిశ్రమలు తదితర ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో పరిశుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అంకితభావంతో భాగ్యస్వాములు కావాలన్నారు. ప్రధానంగా పర్యావరణాన్ని పరిరక్షించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పడం, ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు, పెట్టుబడిదారులను ఆహ్వానించే రీతిలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపరచడం, పిల్లలు, భవిష్యత్తు తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఆంధ్రుల ఆవేశం, ఆత్మ విశ్వాసానికి ప్రతిక ప్రకాశం పంతులు

## ●సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు “ఆళ్ళ”



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రరాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి, భారత స్వాంతత్ర్య సమర యోధుడు, సుప్రసిద్ధ జాతీయ ప్రజా నాయకుడు, ప్రకాశం బ్యారేజి నిర్మాణకర్త, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారి 154వ జయంతి సందర్భంగా శనివారం ఉదయం విజయవాడలోని ప్రకాశం బ్యారేజి వద్ద వున్న టంగుటూరి ప్రకాశం విగ్రహానికి రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ కటారు కోటేశ్వరరావు, జల వనరుల శాఖ ప్రకాశం బ్యారేజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎన్. అజయ్ బాబు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యు.రాజేష్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఇదే విషయమై ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన టంగుటూరి ప్రకాశం పంతులు ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి తెలుగువారిని వేరుచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావానికి ఆద్యుడయ్యారని, స్వాతంత్ర్యానికి ముందు సైమన్ కమిషన్ మద్రాస్ వచ్చినపుడు తమిళులు గజగజ వణికిపోతుంటే లక్షలాది మందికి ధైర్యం చెప్పి సైమన్ గోబ్యాక్ అని గర్జించారని, అప్పుడే పోలీసులు ప్రకాశం గుండెలపైకి తుపాకి పెట్టి కాల్చటానికి ప్రయత్నించగా.. తూటాకు తన గుండెను చూపించిన ధీశాలిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ విడిపోయినపుడు తొలి ముఖ్యమంత్రిగా 13 నెలలు అతి తక్కువ సమయం పనిచేసి ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి హెూదాలో 1954 ఫిబ్రవరి 13 న ప్రకాశం బ్యారేజి నిర్మాణానికి ప్రకాశం పంతులు శంఖుస్థాపన చేశారని, 14 నీటి పారుదల ప్రాజెక్టులు చేపట్టి రికార్డు స్థాపించారన్నారు.

# న్యాయస్థానాలు, చట్టాలను గౌరవించడం టీడీపీ సంస్కృతిలో భాగం

## ● జగన్ దురుద్దేశంతో, అధికారగర్వంతో పెట్టించిన కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతాయి : ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ కక్షసాధింపులు.. జగన్ అహంకారపూరిత చర్యలలో భాగంగా 2023 సెప్టెంబర్లో జరిగిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ చిలకలూరిపేట నియోజకవర్గ వ్యాప్తంగా నాడు ప్రజాగ్రహం కట్టలు తెంచుకున్న సంగతి తెలిసిందేనని, ఆనాటి పాలకుల ప్రోద్బలంతో తమపై నమోదైన తప్పుడు కేసుల విచారణలో భాగంగానే నేడు న్యాయస్థానంలో హాజరైనట్టు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ ఆనాడు టీడీపీ శ్రేణులతో చేపట్టిన ధర్నాపై నాటిపోలీసులు నమోదుచేసిన కేసు (కేస్ నెం:208/2024) విచారణలో భాగంగా ప్రత్తిపాటి, ఇతర టీడీపీ నేతలు నేడు పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టులో జరిగిన విచారణకు హాజరయ్యారు. అదేవిధంగా 2024లో అప్పటి మంత్రి విడదల రజనీ మరిది విడదల గోపీ, అతని అనుచరులు, పలువురు వైసీపీనేతలు.... టీడీపీ నేతలు కార్యకర్తలతో కోటప్పకొండ వద్ద ఘర్షణకు పాల్పడిన ఘటనలో టీడీపీనేతలు, కార్యకర్తలతో పాటు తనపై నమోదుచేసిన కేసు (44/2024) విచారణకు కూడా ప్రత్తిపాటి హాజరయ్యారు. విచారణ అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు.

**కక్షసాధింపులు, దురుద్దేశాలతో పెట్టిన కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతాయి...**

తమ నాయకుడి అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ ఆనాడు మా పార్టీ శ్రేణులుచేపట్టిన ధర్నాలో పాల్గొన్నామని, ప్రభుత్వ కుట్రలను ఎదిరించామన్న అక్కసుతోనే నాటి పాలకులు తమపై తప్పుడు కేసులు పెట్టించారని ప్రత్తిపాటి చెప్పారు. నిజం నిలకడ మీద తెలుస్తుందన్న పెద్దల సూక్తిప్రకారమే 52 రోజుల తర్వాత మా నాయకుడు చంద్రబాబు నాయుడు పులుకడిగిన ముత్యంలా జైలు నుంచి బయటకు వచ్చారని, జగన్ కక్షపూరిత చర్యల్లో భాగంగా చంద్రబాబుపై నమోదుచేసిన కేసులతో పాటు, తమపై జగన్ సహా.. ఇతర వైసీపీనేతలు, అవినీతిపరులైన కొందరు నాయకులు పెట్టించిన తప్పుడుకేసులు కూడా త్వరలోనే న్యాయస్థానాల్లో వీగిపోతాయని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

**పోలీస్ వ్యవస్థ ప్రజలకోసం సమర్థంగా పనిచేస్తోంది**

నాడు పోలీస్ వ్యవస్థ పంజరంలో చిలకలా మారి. జగన్ నోటిపలుకులే పలికి.. ఆయన ఆడమన్నట్లు ఆడిందని, అదే వ్యవస్థ నేడు కూటమిప్రభుత్వంలో పారదర్శకంగా, నిజాయితీ.. నిర్భయత్వంతో ప్రజల రక్షణ కోసం సమర్థవంతంగా పనిచేస్తోందని ప్రత్తిపాటి చెప్పారు. అధికార గర్వంతో ఆనాడు జగన్ చేసిన తప్పులకు ఇప్పటికే కొందరు అధికారులు జైలు పాలయ్యారని, మున్ముందు మరెందరు తమ జీవితాలను కారాగారాల్లో గడుపుతారో కాలమే నిర్ణయిస్తుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. అధికారమనేది మనల్ని నమ్మి గెలిపించిన ప్రజల సంక్షేమానికి.... మనం బతుకుతున్న రాష్ట్రానికి మంచి చేసేందుకు ఉపయోగించాలి గానీ, వ్యక్తిగత స్వార్థాలకు, స్వలాభానికి వినియోగించడం ఎప్పటికీ మంచిదికాదని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

# రాష్ట్రానికి పెను సవాల్‌గా వైసీపీ వదిలి పోయిన చెత్త

**●87 లక్షల టన్నుల వ్యర్థాల నిర్వహణ త్వరలోనే పూర్తి**

**●వినుకొండలో స్వచ్ఛతా ర్యాలీలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**




వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో అయిదేళ్ల వైకాపా పాలనలో వదిలిపోయిన చెత్త, వ్యర్థాలు ఇప్పటికీ సవాల్‌గా మిగలడం వారు చేసిన నష్టానికి, అరాచక, అడ్డగోలు పాలనకు నిదర్శనమని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మండిపడ్డారు. చెత్త పన్ను వేసింది కాక మొత్తం 87లక్షల టన్నుల చెత్తను ఎక్కడిక క్కడ కొండల్లా వదిలేసి పోయారని ఏడాదిగా వాటికి పరిష్కారం చూప దానికే శ్రమించాల్సి వస్తోందన్నారు. ఉన్న ఆ చెత్త చాలదన్నట్లు నిత్యం జగన్, వైకాపానేతలు, వారి అవినీతి పుత్రిక సాక్షి, కొన్నిదారి తప్పిన సోషల్ మీడియా ఛానెళ్లు మరింత చెత్త కుమ్మరిస్తూ, వాతావరణాన్ని, సమాజంలో సఖ్యతను, శాంతిభద్రతల్ని చెడగొట్టాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. ఐదేళ్ల విషప్రచారం, అసత్యాలను ప్రచారం చేసినందుకు ప్రజలు బుద్ధి చెప్పారని, అయినా గాని వారిలో మార్పు రాలేదని ఇకనైనా తీరు మార్చు కోవాలని హితవు పలికారు. వినుకొండలో శనివారం స్వచ్ఛతా ర్యాలీలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులతో కలిసి చెత్తను శుభ్రం చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం నుంచి బోసు బొమ్మ సెంటర్, పాత శివాలయం మీదుగా విద్యార్థులతో నిర్వహించిన స్వచ్ఛతా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన జీవీ... వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని, ఇందులో భాగస్వామ్యం అవుతున్న ప్రతిఒక్కరికి అభినందనలు తెలిపారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధిస్తేనే ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని, ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధించినప్పుడే స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారమవుతుందని తెలిపారు. ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చెత్తాచెదారం రోడ్లపై కాక ఆ బుట్టల్లోనే వేయాలని కోరారు. డ్రైనేజీల్లో చెత్తాచెదార వేయకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పనికిరాని మొక్కల్ని తొలగించాలన్నారు. డ్రైనేజీలతో పాటు ప్రతి వీధి, బజారును పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మన పట్టణాలు, గ్రామాలను పరిశు భ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధించుకోగలుగుతామని వెల్లడించారు. గత ప్రభుత్వం వదిలివెళ్లిన 87 లక్షల టన్నుల చెత్త వ్యర్థాల్లో 80 శాతానికి పైగా ఇప్పటికే ఎత్తివేయించారని చెప్పారు. మరో నాలుగైదు నెలల్లో ఐదేళ్లుగా పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగిస్తామని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీలో చెత్త నుంచి సంపద సృష్టించే వేస్ట్ రీసైక్లింగ్ యూనిట్లు పెడుతున్నామన్న జీవీ భవిష్యత్ మండల కేంద్రాల్లోనూ వాటిని ఏర్పాటు చేస్తామన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎక్కడి వెళ్లాలన్నా హెలీకాప్టర్ వాడేవారని అయినా తెరలు కట్టాల్సి వచ్చేదని. చెట్లు నరికేసే వారని గతాన్ని గుర్తు చేశారు. నాచి చెట్లు నరికే సంస్కృతి మార్చి వాతావరణ కాలుష్య నివారణ పర్యావరణ పరిరక్షణకు రాష్ట్రంలో కోట్లాది మొక్కలు నాటుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి పరిశుభ్రతే ఔషధం : ఎమ్మెల్యే నసీర్

**●వర్షాకాలంలో నీటి నిల్వలు లేకుండా చూడాలి**



గుంటూరు (చైతన్యరథం): సంపూర్ణ ఆరోగ్యానికి పరిశుభ్రతే ఔషధమని, చేతులు శుభ్రంగా ఉంచుకుంటే చాలా వ్యాధులు దరిచేరవని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక చౌత్రా సెంటర్ బాలికల పాఠశాలలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెలా మూడో వారం స్వచ్ఛత మీ సేవ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల స్వచ్ఛ సంకల్పమని తెలిపారు. ఇది కేవలం ఒక నినాదం కాదని, మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. వర్షాకాలంలో పారిశు ధ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేతులు శు భ్రపరచుకోవడం వంటి అంశాలతో స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇది విద్యార్థుల భవిత కోసం.. బంగారు బాట కోసం అని స్పష్టం చేశారు. విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్నా, ఆనందంగా ఆడుకోవాలన్నా ఆరోగ్యంగా ఉంటేనే సాధ్యమని తెలిపారు. ప్రతి రోజూ వేడి చేసిన నీటిని మాత్రమే తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో దోమలు దండయాత్ర చేస్తుంటాయని, దోమల నియంత్రణకు మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనదేనన్నారు. మహాత్మా గాంధీజీ చెప్పినట్లుగా, "శుభ్రతే స్వచ్ఛతే దేవత" అని మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలని చెప్పారు. అనంతరం విద్యార్థులు, అధికారులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

# ఉపాధిహామీ నిధుల విడుదలపై ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ హర్షం



పెదకూరపాడు (చైతన్యరథం): ఉపాధిహామీ నిధులను విడుదల చేయడం కూటమి ప్రభుత్వానికి అభివృద్ధిపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వ్యాఖ్యానించారు. 2014 - 19 ఉపాధి హామీ పథకం బిల్లులు 176 కోట్లు ప్రభుత్వం విడుదల చేయడంపై పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ హర్షం వ్యక్తం చేశారు. 2014 - 19 లో నియోజకవర్గంలోని గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులను చేసిన స్థానిక నాయకులు, సర్పంచ్‌లు, ఉపాధి హామీ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, 6000 అంగన్వాడి బిల్డింగ్‌ల నిర్మాణం, 2000 పంచాయతీల నిర్మాణం ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నాడు చేపట్టడం జరిగిందన్నారు. తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం అభివృద్ధి పనులు చేసిన వారికి బిల్లులు చెల్లించకుండా అనేక ఇబ్బందులకు గురిచేసిందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్షతో అభివృద్ధి పనులు చేసిన వారికి అప్పట్లో బిల్లులు చెల్లించకపోవడంతో, కోర్టు ద్వారా 2600 కోట్లు తెప్పించి ఇవ్వడం జరిగిందన్నారు. మరో 400 కోట్లు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో ఎలాంటి షరతులు లేకుండా ఈ ప్రభుత్వం 176 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. పెదకూరపాడు నియోజకవర్గంలో 128 పనులకు గాను 76,75000 రూపాయలను కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని మిగిలిన నిధులను కూడా త్వరలో విడుదల చేసేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ బిల్లులు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# సురవరం సుధాకరరెడ్డి లేని లోటు తీర్చలేనిది

**● నివాళులర్పించిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం (చైతన్యరథం): అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి లేని లోటు తీర్చలేనిదని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. సుధాకర్ రెడ్డి మృతిపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ఆయన సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ... తెలంగాణలోని మారుమూల గ్రామంలో పుట్టిన సుధాకరరెడ్డి విద్యార్థి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకుని సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాల్లో పాల్గొంటూ అంచలంచెలుగా ఎదిగి జాతీయస్థాయి రాజకీయాల్లో రాణించారని తెలిపారు. ప్రజా సమస్యల పట్ల ఉద్యమించిన సుధాకర్ రెడ్డి మూడుసార్లు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. తను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం తన జీవితకాలం కృషి చేసి ప్రజా నేతగా పేరు తెచ్చుకున్నారని, ఆయన లేని లోటు అటు రాజకీయాలకు, ఇటు పేదలకు తీర్చలేనిదని యార్లగడ్డ పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

**● ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ సౌకర్యాల విస్తరణనే తన ప్రధాన ధ్యేయమని గుంటూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్‌కు నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే గళ్ళా మాధవికి తెలియజేశారు. ప్రతి పిర్యాదు, వినతిని సంబంధిత అధికారులతో వెంటనే పరిష్కరించాలని గళ్ళా మాధవి ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ... ఎన్డీయే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ముఖ్యంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో తాను వచ్చిన తరువాత గంజాయి వాడకం తగ్గిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

**అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యక్షంగా పర్యటించి పరిశీలించారు. తన కార్యాలయంలో ప్రజలు తెలిపిన సమస్యలను కేవలం విని ఆగిపోకుండా, వాటి పరిష్కారం కోసం స్వయంగా ద్విచక్రవాహనం నడుపుకుంటూ పలు డివిజన్లలో పర్యటించారు. ముఖ్యంగా 28వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీలో జరుగుతున్న పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, ఎట్టి పరిస్థితుల్లోనూ నాసిరకం పనులు అనుమతించబోమని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యతతో కూడిన మురుగు కాల్వలు, రహదారులు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఏటి అగ్రహారం 4వ, 5వ లైన్ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మురుగు సమస్యలను ప్రత్యక్షంగా గమనించి, శాశ్వత పరిష్కారం కోసం తక్షణ చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్



పెనమలూరు (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన టిడ్కో ఇళ్లను త్వరలోనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ కోరారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర మున్సిల్ శాఖ మంత్రి నారాయణను అమరావతి సచివాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన మంత్రి నారాయణ మొదటి విడతలో ఉయ్యూరు నగర పంచాయతీ ఏరియాలో నిర్మించిన టిడ్కో ఇళ్ల పనులు పూర్తి చేసే విధంగా చూస్తానని... అలాగే వచ్చే జనవరి లేక ఫిబ్రవరి నాటికి రూ.500, 12,500లు కట్టిన లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లను పూర్తి చేసి అందిస్తామన్నారు. అనంతరం రూ.25,000 కట్టిన లబ్ధిదారులకు రెండో విడతలో ఇస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. మంత్రి స్పందనపై నేతలు సంతోషం వ్యక్తం చేశారు. ఉయ్యూరు నగర పంచాయతీ ఏరియాలో దాదాపుగా 3,000టిడ్కో ఇళ్లను గత టీడీపీ ప్రభుత్వం చేపట్టి 90 శాతం పూర్తి చేయడం జరిగిందని, అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ వాటిని లబ్ధిదారులకు అందించకుండా ఆ నిర్మాణాలను పాడుపెట్టిందని వై.వీ.బీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కోయంబత్తూరులో నెల్లూరు సత్తా చాటండి



## క్రీడాకారులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపు

కోవూరు, (చైతన్యరథం): కోయంబత్తూరులో జరిగే పోటీల్లో నెల్లూరు సత్తా చాటాలని క్రీడాకారులకు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక, సామాజిక సేవా రంగాలలో ఈషా ఫౌండేషన్ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని డి ఎల్ ఎన్ ఆర్ హైస్కూల్ గౌండ్స్‌లో ఈషా ఫౌండేషన్ గ్రామోత్సవం పేరుతో నిర్వహిస్తున్నవాలీబాల్, త్రోబాల్ జిల్లా స్థాయి ప్రీమియర్ లీగ్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఈషా ఫౌండేషన్ బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో జిల్లా స్థాయి ప్రీమియర్ లీగ్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. రెండు రోజుల పాటు జరిగే జిల్లా స్థాయి ప్రీమియర్ లీగ్ పోటీలలో జిల్లా నలుమూలల నుంచి దాదాపు 40 జట్లు పాల్గొంటున్నాయన్నారు. బుచ్చిరెడ్డి పాళెంలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి సెప్టెంబర్ 21న కోయంబత్తూరులో జరిగే ఫైనల్స్‌లో విజయ పతాకం ఎగుర వేయాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. యోగా, ధ్యానం లాంటి సాంప్రదాయ సదాచారాలకు ప్రపంచ ప్రాచుర్యం కల్పించడంతో పాటు దేశీయ క్రీడా, వైద్య, వ్యవసాయ రంగాలలో సేవలందిస్తున్న ఈషా ఫౌండేషన్ సేవలను ఆమె కొనియాడారు. ఏటా శివరాత్రి సందర్భంగా కోయంబత్తూరులో నిర్వహించే జాగరణ వేడుకలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్లు శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, టీడీపీ మండల అధ్యక్షుడు గుత్తా శ్రీనివాసులు, టీడీపీ నాయకులు టంగుటూరు మల్లారెడ్డి కోదూరు కమలాకర్ రెడ్డి మండల క్లస్టర్ ఇంచార్జిలు పట్టణ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

### వీపీఆర్‌వికాస్‌తో యువతకు ప్రోత్సాహం

వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీపీఆర్ వికాస్ కార్యక్రమం కింద ఇందుకూరుపేట మండల యువతకు క్రీడా కిట్లు అందజేసినట్లు ఆమె చెప్పారు. శనివారం నెల్లూరులోని వీపీఆర్ నివాసంలో మండల యువతకు 35 క్రికెట్, 35 వాలీబాల్ కిట్లను యువతకు స్థానిక నాయకుల చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో యువతకు కిట్లు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆమె సూచించారు. క్రీడల్లో యువత రాణించి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల పార్టీ ఏకొళ్ల పవన్ రెడ్డి, రావిళ్ల వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్ బాబు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే నెల 2న మెగా జాబ్ మేళా

## దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, (చైతన్యరథం): ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గంలో తలపెట్టిన మెగా జాబ్ మేళా పోస్టర్‌ను దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2వ తేదీన దర్శి పట్టణం, కురిచేడు రోడ్‌లోని పీటీఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ జాబ్ మేళా నిర్వహిస్తారు. మేళాలో ఐటీ, మాన్యుఫాక్చరింగ్, బీఎఫ్ఎస్ఐ, మెడికల్, ఫార్మాస్యూటికల్, రిటైల్, టెలికాలింగ్ రంగాలకు చెందిన పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు పాల్గొంటాయి. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను 10వ, ఇంటర్, ఐటీఐ, బీటెక్, గ్రాడ్యుయేట్ అభ్యర్థులు, పురుషులు, మహిళలు, 18 నుంచి 30 సంవత్సరాల మధ్య ఫ్రెషర్స్, అనుభవజ్ఞులు కూడా జాబ్ మేళాలో పాల్గొనవచ్చని నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ "దర్శి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ జాబ్ మేళా ఎంతో ఉపయోగపడుతుంది. ఈ అవకాశాన్ని ప్రతి అభ్యర్థి తప్పక వినియోగించుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు జే రవితేజ, శ్రీనివాసాచారి, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దొనకొండ మండల టీడీపీ అధ్యక్షుడు మోడీ ఆంజనేయులు, దొనకొండ టౌన్ టీడీపీ అధ్యక్షులు షేక్ తోహీద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రకేసరి జీవితం అందరికీ ఆదర్శం



## ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ వెల్లడి

నెల్లూరు, (చైతన్యరథం): టంగుటూరు ప్రకాశం పంతులు జీవితం మనందరికీ ఆదర్శం, స్ఫూర్తి అని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు 150వ జయంతిని పురస్కరించుకొని నెల్లూరు నగరంలోని మద్రాసు బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ఆయన చేసిన త్యాగాల వల్లే 150 సంవత్సరాలు దాటినా గుర్తుపెట్టుకుని ఉన్నామని అన్నారు. బానిసత్వం నుంచి విముక్తులను చేసిన వారికి నివాళులర్పించడం మన అదృష్టం అని పేర్కొన్నారు. మహానుభావులు కావాలంటే గొప్ప ఇంటి నుండి రావాల్సిన అవసరం లేదని స్వార్థం లేకుండా సమాజానికి సేవ చేస్తే మహానుభావులు అవుతారని అన్నారు. సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకీకెదురుగా గుండె చూపించి దమ్ముంటే కాల్చమని సవాల్ చేస్తూ నిలబడిన ధీశాలి ఆంధ్రకేసరి అన్నారు. గతంలో బ్రిటిష్ వారిపై పోరాడినట్లు ఇప్పుడు అవినీతిపరులు దుర్మార్గమైన పాలన చేసే వారిపై పోరాడాలని పిలుపునిచ్చారు. మహానుభావుల దారిలో నడవటం వారి జీవిత చరిత్రను భావితరాలకు చెప్పటం మనందరి బాధ్యత అని తెలిపారు. టీడీపీ ఆధ్వర్యంలో ఆంధ్ర కేసరి జయంతిని రాష్ట్ర పండుగగా చేశామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ మాట్లాడుతూ, నీతి నిజాయితీ మూర్తిభవించిన వ్యక్తి కావడం వల్లే చనిపోయి దాదాపు 70 సంవత్సరాలు గడిచినా ఇంకా స్మరించుకుంటున్నామని తెలిపారు. తెలుగుజాతి బ్రతికి ఉన్నంతకాలం శ్రీ పొట్టి శ్రీరాములు ప్రకాశం పంతులు, నందమూరి తారక రామారావు పీవీ నరసింహారావులు గుర్తుండి పోతారన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘాల జిల్లా అధ్యక్షుడు వాసుదేవరావు, శ్రీ కంఠం రమణయ్య, వెంకటేశ్వర్లు, సుభాన్ భాష, రసూల్, శేషయ్య నాయుడు రామిరెడ్డి, జీవీ రెడ్డి, మౌళి, పూజిత్, శ్రీధర్, సురేష్, గడ్డం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుకు సర్పంచి ఆదిలక్ష్మి మృతి

## డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నివాళులు

మండల కేంద్రమైన ముండ్లమూరు గ్రామ సర్పంచ్ పోగు ఆదిలక్ష్మి పాముకాటుకు గురయ్యారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వెంటనే ఆ గ్రామం వెళ్లి ఆదిలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆదిలక్ష్మికి శ్రద్ధాంజలి ఘటించారు. వ్యవసాయ కార్మికురాలైన ఆదిలక్ష్మి మొక్కజొన్న కు ఎరువులు వేస్తుండగా పాముకాటుకు గురి కావడం చాలా బాధాకరమన్నారు. తెలుగుదేశం సానుభూతిపరురాలైన ఆదిలక్ష్మి మరణం పార్టీకి తీరని లోటు ఆదిలక్ష్మికి సభ్యత్వం ఉన్నట్లయితే మన పార్టీ నుండి బీమా కూడా లభిస్తుందని వ్యక్తిగతంగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని పార్టీ పరంగా కుటుంబాన్ని ఆదుకుంటామని డాక్టర్ లక్ష్మి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. మండల టీడీపీ అధ్యక్షుడు కూరపాటి శ్రీను, మండలం లోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ సీనియర్ నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# అందరూ గుర్తుంచుకునేలా అభివృద్ధి చేస్తాం



## నెల్లూరు రూరల్ టీడీపీ నేత కోటంరెడ్డి వెల్లడి

నెల్లూరు, (చైతన్యరథం): నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ ఆధ్వర్యంలో జరిగిన నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో స్త్రీ శక్తి కార్యక్రమానికి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 90 శాతం హామీలను అమలు చేసిన ఘనత సాధించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని అన్నారు. ప్రతి ఒక్కరూ మాట్లాడుకునే విధంగా నెల్లూరు రూరల్ ను అభివృద్ధి చేస్తామన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయానికి ఎప్పుడైనా రావచ్చు. ఏ సమస్య ఉన్నా, ఏ అవసరం ఉన్నా ఎమ్మెల్యే కార్యాలయం అందుబాటులో ఉంటుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించినా, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారన్నారు. ప్రజలకు ఇంత మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని మరింత చేరువగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నగర మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ఎల్లవేళలా మహిళల ఆశీస్సులు ఉండాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీల మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ తిరుపతి సాధనకు సహకరించాలి

తిరుపతి, (చైతన్యరథం): స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, స్వచ్ఛాంధ్ర స్ఫూర్తితో స్వచ్ఛ తిరుపతి సాధనకు ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బాబూ జగజ్జీవన్ రామ్ పార్కు వద్ద నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి. మునికృష్ణ, రాష్ట్ర హస్తకళల శాఖ చైర్మన్ డాక్టర్ హరి ప్రసాద్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, ఏపీ అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ విజయకుమార్, కార్పొరేటర్లు నరసింహ ఆచారి అధికారులు పాల్గొని మొక్కలు నాటి, పరిసరాలను శుభ్రం చేశారు.



జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపురం, అనంతపురం, కడప)
చైతన్యరథం

# అసత్య ప్రచారాలు చేసేవారి ఆట కట్టిస్తాం

## పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హెచ్చరిక

బుక్కపట్నం, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజల్లో అలజడి సృష్టించే వారిపై పోలీస్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హెచ్చరించారు. ఫేక్ వీడియోలు ద్వారా ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించి వారిని అయోమయానికి గురి చేస్తూ మానసికంగా ఇబ్బంది పెట్టేలా ఫేక్ ప్రచారం చేసే వారిపై ప్రభుత్వం చట్ట ప్రకారం పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం మండలం నార్సింపల్లి గ్రామానికి చెందిన వైసీపీ మద్దతుదారుడు పలవాయిగారి రమేష్ అనే యువకుడు అర్హుడు కానప్పటికీ తనకు వికలాంగుని పెన్షన్ రద్దు అయినట్టు ఫేక్ వీడియోస్ సృష్టించి వైసీపీ సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వం పైన ముఖ్యమంత్రి చంద్రబాబుపైన దుష్ప్రచారం చేశారన్నారు. ఇతనికి రెండు చేతులు రెండు కాళ్లు సక్రమంగా పనిచేస్తున్నాయని అయినప్పటికీ చేతులు



లేనట్టు నటించి దివ్యాంగుడైన తన పెన్షన్‌ను కూటమి ప్రభుత్వం రద్దుచేసిందని ఫేక్ వీడియో ద్వారా సోషల్ మీడియాలో వైరల్ చేయడంపై ఎమ్మెల్యే తీవ్రంగా మండిపడ్డారు. అతనిపై బుక్కపట్నం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గతంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పై తీవ్ర ఆరోపణలు చేసి సోషల్ మీడియా ద్వారా ఫేక్ వీడియోలు వైరల్ చేశాడన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో 64 లక్షల కుటుంబాలకు ప్రతి నెల ఒకటో తారీఖున తెల్లవారుజాము నుండి సూర్యాస్తమయం లోపు అందిస్తున్నామన్నారు. దేశంలోనే అత్యధిక పెన్షన్ మంజూరు చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని తెలిపారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కూటమి నాయకులపైన ఉద్దేశపూర్వకంగా ఫేక్ వీడియోలు ద్వారా దుష్ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హెచ్చరించారు.



# నాడు ప్రగతికి పాతర.. నేడు అభివృద్ధి జాతర!

కుప్పం, (చైతన్యరథం): ఐదేళ్లలో వైకాపా పాలనలో కుప్పం అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. పేరుకు క్రీడా మైదానం ఉన్నా ఎలాంటి సదుపాయాలు లేకపోవడంతో క్రీడాకారులు నానా అవస్థలు పడేవారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కుప్పం అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. అసంపూర్తి అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు నాయుడు నిధులు మంజూరు చేయడంతో అవి గాడిలో పడ్డాయి. కుప్పంలోని శ్మశాన వాటికను అభివృద్ధి చేసేందుకు 2017లో తెదేపా ప్రభుత్వం పనులు చేపట్టింది.. రూర్బన్ పథకంలో భాగంగా రూ. 1.60 కోట్లతో అంత్యక్రియలకు వచ్చే వారి సౌకర్యార్థం సామాజిక భవనాల నిర్మాణం చేపట్టారు. ఈ క్రమంలో వైకాపా అధికారంలోకి రావడంతో పనులు నిలిచిపోయాయి. ఫలితంగా శ్మశాన భూమిలో పిచ్చిమొక్కలు పెరిగి ఆకతాయిలకు అడ్డాగా మారింది. కూటమి ప్రభుత్వం వచ్చాక పనులకు రూ. 3 కోట్లు మంజూరు చేసింది. కుప్పం పురపాలిక పరిధిలోని వడ్డిపల్లె వద్ద ఎన్టీఆర్ క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో ఉన్న ఒకే ఒక్క క్రీడా మైదానం అభివృద్ధిని వైకాపా పాలనలో పట్టించుకోకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారింది. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో కుప్పం ఎన్టీఆర్ క్రీడా మైదానం అభివృద్ధికి రూ. 22 కోట్లు మంజూరయ్యాయి. ప్రస్తుతం అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మైదానంలోని భారీ బండ రాళ్లను యంత్రాలతో తొలగించి చదును చేస్తున్నారు. అభివృద్ధిలో కుప్పాన్ని ఆదర్శంగా నిలిపేందుకు శరవేగంగా పనులు చేపడుతున్నామని అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో స్వర్ణ కుప్పం విజన్ దిశగా పనులు చేస్తున్నాం. నిర్దేశించిన లక్ష్యంలోగా పనులు పూర్తి చేస్తామన్నారు.

# దిగజారుడు రాజకీయాలు మానుకోండి

## మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తికి టీడీపీ నేతల హితవు, ఎమ్మెల్యే పరిటాల సునీతను విమర్శిస్తే విరుచుకుపడతామని హెచ్చరిక



రాప్తాడు, (చైతన్యరథం): ఐదేళ్ల పాటు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అండ చూసుకుని గ్రామాల్లో కొందరు చేసిన దౌర్జన్యాలు, అక్రమాల నుంచి అమాయకులను కాపడటమే తప్పా అంటూ రామగిరి మండల టీడీపీ నాయకులు ప్రశ్నించారు. దిగజారుతు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. గత రెండు మూడు రోజులుగా సాక్షి పత్రికలో వచ్చిన కథనాలపై రామగిరిలో మండల టీడీపీ కన్వీనర్ సుధాకర్, చిత్తరంజన్,, ముత్యాలు, కట్టుబడి రామాంజనేయులు, హనుమంతు, లింగన్న తదితరులు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడ ఏం జరిగినా అందులో వాస్తవాలు తెలుసుకోకుండా ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఆపాదించడం ఏంటని ప్రశ్నించారు. గ్రామాల్లో అన్నదమ్ములు గొడవపడ్డా.. దాయాదుల మధ్య ఆస్తి తగాదాలు ఉన్నా.. చివరకు పొలం పంచాయతీలు ఉన్నా.. అవన్నీ ఎమ్మెల్యేకే ఆపాదిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరూరు పంచాయతీలో నాగేంద్ర, వెంకటేష్‌ల మధ్య చాలా ఏళ్ల క్రితం నుంచి ఇంటి వివాదం ఉందన్నారు. వారిద్దరు అన్నదమ్ములని.. ఇంటి విషయంలో గొడవ పడి కోర్టుకు కూడా వెళ్లారన్నారు. అయితే ఇక్కడ ఇంటిపై దాడి జరిగితే పరిటాల సునీత చేయించారని చెప్పడం మీ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. రామగిరి మండలం మాదాపురంలో వైసీపీ కార్యకర్తల పొలాలను దున్నేశారంటూ ఇష్టమొచ్చినట్టు ఆరోపించారన్నారు. అసలు ఇందులో పొలం వివాదం ఉందని.. కొందరు వ్యక్తులు గతంలో అధికారం ఉందని పక్కపొలాల్లో వచ్చి దౌర్జన్యం చేసి ఆక్రమించారన్నారు. ఇప్పుడు అధికారుల చొరవతో చేసిన తప్పులను సరిదిద్దుతుంటే, వైసీపీ నాయకులకు గిట్టడం లేదన్నారు. వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నట్టుగా ఏ ఒక్క విషయంలోనైనా నిజం ఉందంటే.. మేము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. గ్రామాల్లో అన్నదమ్ములు, లేదా ఇతర చిన్న చిన్న విషయాల్లో జరుగుతున్న తగాదాలను ఎమ్మెల్యే సునీతకు ఆపాదించడం సరైంది కాదన్నారు. ఐదేళ్లలో చాలా గ్రామాల్లో ప్రశాంత వాతావరణమే లేదన్నారు. ఏడాది కాలంగా రాప్తాడు నియోజకవర్గంలో ఎక్కడా దౌర్జన్యాలు లేవని.. ఎవరైనా భూములు కొనచ్చు, అమ్ముకోవచ్చన్నారు. గతంలో తోపుదుర్తి సోదరులకు కప్పం కట్టే పరిస్థితి ఇప్పుడు లేదన్నారు. ఇప్పటికైనా సాక్షి పత్రిక కాస్తైనా విలువలతో వ్యవహరించాలని టీడీపీ నాయకులు సూచించారు.

# కరవు సీమకు తేలికపాటి వర్షాలు

## వాతావరణ కేంద్రం అధికారుల వెల్లడి

పుట్టపర్తి, (చైతన్యరథం): ఉమ్మడి జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని రేకులకుంట వాతావరణ కేంద్రం శాస్త్రవేత్త నారాయణస్వామి తెలిపారు. వచ్చే ఐదు రోజులూ పగటి ఉష్ణోగ్రతలు 33,3 నుంచి 34.2 డిగ్రీలుగానూ, రాత్రి ఉష్ణోగ్రతలు 23.4 నుంచి 24.0 డిగ్రీలుగా నమోదయ్యే సూచన ఉందన్నారు. పశ్చిమ దిశగా గాలులు గంటకు 15 కి.మీ వేగంతో వీస్తాయన్నారు. ఉదయం గాలిలో తేమ 74 శాతం, మధ్యాహ్నం 50 శాతం నమోదయ్యే అవకాశం ఉందని శాస్త్రవేత్త తెలిపారు.

# కుప్పం వైపు కృష్ణమ్మ పరుగులు

కడప, (చైతన్యరథం): వాగులు.. వంకలు దాటుకుని వందల మైళ్లు కృష్ణమ్మ పయనం సాగిస్తోంది. వందల మంది కార్మికుల కఠోర శ్రమ ఫలించింది. హంద్రీ-నీవా కాలువలో కృష్ణా జలాలు పరుగులు తీస్తున్నాయి. ఈ కాలువలో ఇప్పటి వరకు నాలుగు సార్లు నీటిని విడదల చేయగా, తెదేపా అధికారంలో ఉన్నప్పుడు మూడు సార్లు కావడం విశేషం. కృష్ణా జలాలను తరలించేందుకు హంద్రీ, నీవా ఎత్తిపోతల పథకంలో మొత్తం 38 లిఫ్టులు నిర్మించారు. ఇందులో పుంగనూరు ఉప కాలువలో 10 ఉన్నాయి. లిఫ్టులకు అవసరమైన నిరంతర విద్యుత్తు సరఫరాకు రెండు 220 కేవీ ఉప కేంద్రాలను నిర్మించారు. బొంతలపల్లె నుంచి ప్రారంభమయ్యే పుంగనూరు ఉప కాలువ 220.35 కిలోమీటర్ల మేర ప్రవహించి కుప్పం ఉప కాలువలో కలుస్తుంది. పుంగనూరు ఉప కాలువలో లైనింగ్, విస్తరణ పనులకు రూ. 480.22 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఇప్పటి వరకు అధికారులు చెబుతున్న వివరాల ప్రకారం 90 శాతం పనులు పూర్తయ్యాయి. లైనింగ్ పనులకు 250 రకాల యంత్రాలు,



వాహనాలను వినియోగించారు. 700 మంది కార్మికులు గత నాలుగు నెలలుగా రాత్రింబవళ్లు శ్రమించారు. 15 లక్షల మందికి తాగునీరు: హంద్రీ-నీవా కాలువ నిర్మాణంతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 1,80,450 ఎకరాలకు సాగు, 15 లక్షల మందికి తాగునీరు అందనుంది. కుప్పం, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో చెరువులు నింపుకోవడానికి తగిన ఏర్పాట్లు చేశారు.తంబళ్లపల్లె నియోజకవర్గంలో 39, కుప్పంలో 110 చెరువులకు, మదనపల్లె నియోజకవర్గంలో రెండు వేసవి జలాశయాలు, పుంగనూరులో ఒక వేసవి జలాశయానికి కృష్ణాజలాలు అందుతాయి. ఈ పనులపై ఎస్ఈ విఠల్ ప్రసాద్ మాట్లాడుతూ.. పీబీసీ లైనింగ్ పనులు 90 శాతం వరకు పూర్తయ్యాయని చెప్పారు. పెండింగ్ ఉన్నచోట జంగిల్ క్లియరెన్స్ చేయించి నీటిని కుప్పం ఉప కాలువలోకి మళ్లించేలా అధికారులు ప్రణాళిక రూపొందించారన్నారు. ఈ నెల 26వ తేదీకి కృష్ణమ్మ కుప్పం చేరేలా చర్యలు తీసుకున్నట్లు అధికారులు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# అమెరికాకు పోస్టల్ సేవలు నిలిపివేసిన భారత్

## ట్రంప్ సుంకాల బాదుడు నేపథ్యంలో తాత్కాలిక నిర్ణయం



అమెరికాకు అన్నిరకాల పోస్టల్ సేవలను భారత్ నిలిపివేసింది. అయితే ఇది తాత్కాలికమేనని పోస్టల్ విభాగం చెబుతోంది. ఈ నెలాఖరులో అమల్లోకి వచ్చే కస్టమ్స్ నిబంధనల కారణంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ నెల 25వ తేదీ నుంచి ఈ సేవలు నిలిచిపోనున్నాయి. జూలై 30న అమెరికా యంత్రాంగం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, 800 డాలర్ల విలువైన వస్తువులపై ఉన్న పన్ను మినహాయింపులను ఉపసంహరించుకుంది. ఫలితంగా అమెరికాకు వెళ్లే అన్ని పోస్టల్ సర్వీసులకు వాటి విలువతో సంబంధం లేకుండా సుంకాలకు లోబడి చార్జీలు ఉంటాయని అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే తాజా ప్రకటన వచ్చింది. 100 డాలర్ల విలువైన గిఫ్ట్ ఐటెమ్స్, లేఖలు, దస్త్రాలకు మాత్రం సుంకాల నుంచి మినహాయింపు కొనసాగుతోంది.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల మోత మోగిస్తున్నారు. మిత్రదేశం భారత్‌నూ వదల్లేదు. రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు అదనపు సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఈ నెల 27వ తేదీ నుంచి 50శాతం సుంకాలు అమల్లోకి రానున్న నేపథ్యంలో వీటి గడువును ట్రంప్ పొడిగిస్తారని తాను ఆశించడం లేదని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నరాచో ఇప్పటికే పేర్కొన్నారు. గతంలో ట్రంప్ ప్రకటించినట్లుగా వచ్చే వారం కొత్త టారిఫ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉందన్నారు. అయితే ఈ సుంకాల వసూళ్లకు సంబంధించి యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ వద్ద కచ్చితమైన మార్గదర్శకాలు లేవు. ఈ అనిశ్చితి నేపథ్యంలో ఆగస్టు 25 తర్వాత అమెరికాకు వచ్చే పోస్టల్ కన్‌సైన్మెంట్లను స్వీకరించలేమని విమానయాన సంస్థలు పేర్కొన్నాయి. దీంతో అమెరికాకు పంపే పోస్టల్ పార్శిళ్ల బుకింగ్‌లను డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్ తాత్కాలికంగా నిలిపివేసింది. ఇప్పటికే బుకింగ్ పూర్తిచేసినవారికి రీఫండ్ సౌలభ్యం ఉంది. అయితే సేవల పునరుద్ధరణకు కృషి చేస్తున్నామని వెల్లడించింది.

## విపక్షాల్లో మెజారిటీ నేతలు అవినీతిపరులే

### బిహార్, కోల్కతా ర్యాలీల్లో ప్రధాని నరేంద్రమోదీ విమర్శ



అత్యున్నత అధికార స్థానాల్లో అవినీతిని రూపుమాపేందుకు తాము చేస్తున్న ప్రయత్నాలను తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) సహా ప్రతిపక్ష ఇండియా కూటమి పార్టీలు వ్యతిరేకిస్తున్నాయని ప్రధాని మోదీ బిహార్లోని గయాజీ, కోల్కతాలో జరిగిన ర్యాలీల్లో ఆరోపించారు. అధికార పీఠంపై ఉంటూ నేరం చేసినవారు కటకటాల వెనక నుంచి పరిపాలన సాగించే పద్ధతి నశించాలని అన్నారు. ఓ గుమాస్తా స్థాయి ప్రభుత్వ ఉద్యోగి కొంత కాలం జైలులో గడిపితే సస్పెన్షన్‌కు గురవుతున్నప్పుడు 30 రోజులు జైలులో ఉన్న ముఖ్యమంత్రి లేదా ప్రధాని తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. బిహార్లో నిర్వహించిన ఎన్నికల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)ను చొరబాటుదారుల కారణంగా దేశానికి తలెత్తుతున్న ముప్పును తప్పించే ప్రయత్నంగా అభివర్ణించారు. ఎన్ఐఆర్‌ను వ్యతిరేకించడం ద్వారా ఇండియా కూటమి చొరబాట్లను సమర్థిస్తోందని ఆయన గయాజీ ర్యాలీలో అన్నారు. ప్రతిపక్ష కూటమి నేతల్లో అత్యధికులు జైలులో లేదా బెయిలుపై ఉన్నారని, అందుకే 130వ రాజ్యాంగ సవరణను వ్యతిరేకిస్తున్నారని ఎద్దేవా చేశారు. తీవ్ర నేరానికి పాల్పడి 30 రోజుల పాటు జైలులో గడిపిన ప్రధాని, సీఎంతోపాటు కేంద్ర, రాష్ట్రాల మంత్రుల్ని పదవి నుంచి ఉద్వాసన పలకవచ్చని ఈబిల్లు పేర్కొంటున్న విషయం తెలిసిందే. బిహార్ ఆర్జేడీ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు శుక్రవారం మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. వారిద్దరూ ఎన్డీయేలో చేరుతారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. మోదీ బిహార్ లోని గయాజీ, బెగుసరాయ్ జిల్లాల్లో రూ.13 వేల కోట్ల అభివృద్ధి ప్రాజెక్టుల్ని ప్రారంభించారు.

## ఉత్తరాఖండ్‌లో మళ్లీ మెరుపు వరదలు

### పలువురి గల్లంతు.. రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు



ఉత్తరాఖండ్‌లో మరోసారి మెరుపు వరదలు సంభవించాయి. చమోలీ జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి తర్వాత కుంభవృష్టి కురిసింది. దీంతో అనేక నివాసాలను వరద నీరు ముంచెత్తింది. వాహనాలు బురదలో కూరుకుపోయాయి. సగ్వారా గ్రామంలో ఓ యువతి శిథిలాల కింద కూరుకుపోయి ప్రాణాలు కోల్పోయింది. వరదల కారణంగా పలువురు గల్లంతైనట్లు సమాచారం. ఈ సమాచారమందుకున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ బృందాలు వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. ఇళ్లల్లో చిక్కుకుపోయిన స్థానికులను రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్సింగ్ థామి ఎక్స్ వేదికగా స్పందించారు. స్థానిక యంత్రాంగంతో మాట్లాడి ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలంతా సురక్షితంగా ఉండాలని ప్రార్థించారు. ఉత్తరాఖండ్‌లో ఇటీవల కూడా వరదలు బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. ఒక్కసారిగా విరుచుకుపడ్డ ఆకస్మిక వరదలతో ఉత్తర కాశీ అల్లకల్లోలమయింది. గంగోత్రికి వెళ్లే మార్గంలో ఉన్న ధరాలీ గ్రామం సగభాగం తుడిచిపెట్టుకుపోయింది. అక్కడి ఇళ్లు, కార్లు, చెట్లు వరదల్లో కొట్టుకుపోయాయి. ఆగస్టు మొదటివారంలో ఖీర్ గంగా నది పరీవాహక ప్రాంతంలో మెరుపు విస్ఫోటనంతో ఒక్కసారిగా విరుచుకుపడ్డ బురదతో కూడిన వరద, అతి వేగంగా ధరాలీ గ్రామంలోకి దూసుకొచ్చింది. దీంతో 3, 4 అంతస్తుల భవనాలూ పేకమేడల్లా కుప్పకూలి వరదలో కొట్టుకుపోయాయి.

# ధర్మస్థళ ప్రతిష్ఠను దిగజార్చేందుకు కుట్ర

## తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు - కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే హెచ్చరిక



కర్ణాటకలోని పుణ్యక్షేత్రమైన ధర్మస్థళలో వందల మృతదేహాలను తానే పూడ్చి పెట్టానని ప్రకటించుకున్న పారిశుద్ధ్య కార్మికుడు భీమాను అరెస్టు చేసిన నేపథ్యంలో తాజాగా దీనిపై రాష్ట్ర ఉపముఖ్య మంత్రి డీకే శివకుమార్ స్పందించారు. రెండు దశాబ్దాలుగా హత్యలు: అత్యాచారాలు, జననాలు' జరిగినట్లు తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ సీఎం వెల్లడించారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోందని, తాజాగా ఈ కేసులో తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తిని అరెస్టు చేసిన విషయంపై ప్రశ్నించగా.. తను మాట్లాడిన తర్వాతే భాజపా నేతలు ఈ విషయంపై మాట్లాడుతున్నారని అన్నారు. ధర్మస్థళ దేవాలయం, సంస్థలకు నాయకత్వం వహిస్తున్న కుటుంబం సీఎం సిద్ధరామయ్యను కలిసి దర్యాప్తును స్వాగతించినట్లు తెలిపిన విషయాన్ని చెప్పారు. ఈ కేసులో తప్పుదోవ పట్టించిన వారిపై కఠిన చర్యలు తప్పవని సీఎం, హోంమంత్రి తెలిపిన విషయాన్ని వెల్లడించారు. తమ ప్రభుత్వం న్యాయం పక్షాన నిలబడుతుందని వ్యాఖ్యానించారు. మతరాజకీయాలు చేయాలనుకోవడం లేదని శివకుమార్ అన్నారు. ధర్మస్థళ ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర జరిగిందని, దర్యాప్తులో నిజానిజాలు వెలుగులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు.

కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థళలో వందల మృతదేహాల ఖననం ఆరోపణల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ మృతదేహాలను తానే పూడ్చిపెట్టానని ప్రకటించుకున్న ఒకప్పటి పారిశుద్ధ్య కార్మికుడు, ముసుగు వ్యక్తి భీమాను తాజాగా సిట్ అధికారులు అరెస్టు చేశారు. అతడు అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే అతడు మాట మార్చిన సంగతి తెలిసిందే. దర్మస్థళ పరిసరాల్లో 100కు పైగా శవాలు పూడ్చిపెట్టానని చెప్పిన బీమా చివరకు వాటి ఆనవాళ్లు చూపకపోవడంతో అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడన్న అభియోగాలపై భీమాను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారించారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని ఈ దర్యాప్తులో విచారణ బృందం గుర్తించింది. దీంతో అతడిని అరెస్టు చేసింది.

## రాష్ట్రపతి విందుకు సామాన్య మహిళా రైతు

### నా కష్టం, భర్త సహకారం వల్లే గుర్తింపు : అంజుకుమారి



బిహార్లోని సమస్తీపూర్ జిల్లాకు చెందిన మహిళారైతు అంజుకుమారి ఇటీవలి పంద్రాగస్టు వేడుకల అతిథిగా రాష్ట్రపతి భవన్ విందుకు హాజరయ్యారు. ప్రధాని మోదీతోనూ ముచ్చటించారు. అవి నా జీవితంలో గర్వకారణమైన క్షణాలు అంటున్న అంజుకుమారి ఈ స్థాయికి చేరుకోడానికి దశాబ్దకాలం అహరహం శ్రమించారు. 2.5 ఎకరాల భూమిలో నూనెగింజలు, చిరుధాన్యాలు, పుట్టగొడుగులు, అరటి, బొప్పాయి సాగుచేస్తున్న ఈమె వీటి నుంచి ఇతర ఉత్పత్తులనూ తయారు చేస్తున్నారు. ఇప్పుడు సేంద్రియ సాగు గురించి నేర్చుకోడానికి ఇరుగు పొరుగు రైతులు అంజు వద్దకు వస్తున్నారు. చిన్న గుడిసెతో మొదలైన ఈ ప్రయాణంలో మంచి ఇల్లు కట్టుకొని ఆర్థికంగానూ స్థిరపడ్డారు. భర్త రాంనరేశ్ రాయ్ అడుగడుగునా అండగా నిలిచి, తన సైకిలుపై పరీక్ష కేంద్రానికి తీసుకువెళ్లి మంజు చేత ఎంఏ కూడా పూర్తిచేయించడం విశేషం.

## నెంబర్ వన్ చెట్టు.. వీవీఐపీల భద్రతకు గొడ్డలిపెట్టు

### పార్లమెంటులో భద్రతకు సవాలుగా మారిన చెట్టు చోటు మార్చడానికి సన్నాహాలు చేస్తున్న యంత్రాంగం



పార్లమెంట్లో ఓ చెట్టు.. వీవీఐపీల భద్రతకు సవాలుగా మారింది. గజ ద్వారం వద్ద ఉన్న ఆ వృక్షంతో భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో ఆ చెట్టును మరో చోటుకు మార్చేందుకు భద్రతా సిబ్బంది సన్నాహాలు ప్రారంభించారు. వివరాల్లోకి వెళితే.. కొత్త పార్లమెంట్ భవనంలోని ఆరు ప్రవేశ మార్గాల్లో గజ ద్వారం ఒకటి. ప్రధాని నరేంద్రమోదీ తరచూ ఈ మార్గం నుంచే సభకు వెళ్తుంటారు. ఈ గేటు వద్ద ఓ పసుపు పూల చెట్టు ఉంది. 'నంబర్ 1'గా పేర్కొనే ఈ చెట్టు విపరీతంగా పెరిగి ఈ ప్రాంతంలో భద్రతకు అడ్డంకిగా మారింది. వీవీఐపీలు వెళ్లే మార్గంలో ఈ చెట్టు ఉండడం వల్ల భద్రతాపరమైన సమస్యలు ఎదురవుతుండటంతో దీన్ని ఇక్కడి నుంచి మార్చాలని స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్పీజీ) భావించింది. ఇదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ (సీపీడబ్ల్యూడీకి)కు వివరించింది. అయితే, ఈ చెట్టును తొలగించాలంటే దిల్లీ అటవీ శాఖ నుంచి అనుమతి తప్పనిసరి. దీంతో ఆ భద్రతా సిబ్బంది ఆ ప్రక్రియను ప్రారంభించారు. ఇందుకోసం ఇప్పటికే అటవీశాఖ వద్ద రూ.57వేలు సెక్యూరిటీ డిపాజిట్‌గా జమ చేశారు. వచ్చేవారం పార్లమెంట్ ప్రాంగణంలోని ప్రేరణ స్థల్ వద్దకు దీన్ని మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చెట్టును తరలిస్తున్నందుకు పరిహారంగా సీపీడబ్ల్యూడీ పార్లమెంట్ ప్రాంగణంలోనే మరో 10 మొక్కలు నాటాల్సి ఉంటుందని సంబంధిత అధికారులు వెల్లడించారు. కాగా శుక్రవారం ఉదయం పార్లమెంట్ వద్ద భద్రతా ఉల్లంఘన సంఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. రెడ్‌క్రాస్ రోడ్డులోని ఐజీ–2 గేటు వద్ద ఉన్న చెట్టు ఎక్కి ఓ వ్యక్తి పార్లమెంట్ ప్రాంగణంలోకి చొరబడ్డాడు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అరెస్టు చేశారు. నిందితుడి మానసిక పరిస్థితి సరిగా లేదని ప్రాథమికంగా నిర్ధరించారు.

# అమెరికా.. పాక్.. ఓ బిన్‌లాడెన్!

విదేశాంగ మంత్రి జై శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు

భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాక్–అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన 'వరల్డ్ లీడర్స్ ఫోరం' సదస్సులో మాట్లాడుతూ.. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు. "ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తమీ కాదు. ఇదే అమెరికా సైన్యం అబోటాబాద్ (పాకిస్థాన్‌లోని) వెళ్లి ఎవర్ని గుర్తించిందో మనందరికీ తెలుసు" అని జైశంకర్ పేర్కొన్నారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై సెప్టెంబర్ 11నాటి దాడికి సూత్రధారి బిన్ లాడెన్‌ను అమెరికా మట్టుపెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

పలు దేశాల సైన్యాలు ఏవిధంగా పని చేస్తున్నాయనే విషయంపై జై శంకర్ మాట్లాడుతూ... "కొన్ని దేశాలు అవకాశవాద రాజకీయాలపై దృష్టి పెట్టినప్పుడు.. అవి అలా చేస్తూనే ఉంటాయి. అందులో కొన్ని వ్యూహాత్మకంగా లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉండవచ్చు" అని అన్నారు. ఇలాంటివి చూస్తున్నప్పుడు అమెరికాతో మనకు ఉన్న బలమైన సంబంధాలు ఏంటీ? ఏవి ముఖ్యమైనవనే అంశాలపైనా భారత్ దృష్టి సారిస్తుందన్నారు.

మరోవైపు అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల అంగీకరించిన విషయం తెలిసిందే. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాలపాటు తాము చెత్త పనులన్నీ చేస్తున్నామని అన్నారు. దానివల్ల చాలా ఇబ్బందులు పడ్డామని, చివరకు అది పొరబాటు అని అర్థమైందన్నారు. ఈ క్రమంలోనే పాక్ సైన్యాధికారి ఇటీవల రెండుసార్లు వాషింగ్టన్‌లో పర్యటించడం, తదనంతరం ట్రంప్



యంత్రాంగం పాక్‌పై సానుకూల ధోరణి అవలంబించడం ఆ రెండు దేశాల సాన్నిహిత్యాన్ని స్పష్టం చేస్తోంది.

## భారత్‌కు యూఎస్ కొత్త రాయబారి

**- దక్షిణ, మధ్య ఆసియా ప్రత్యేక రాయబారిగానూ విధులు**

**- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం**



భారత్‌లో అమెరికా నూతన రాయబారిగా సెర్గియో గోర్‌ను నియమిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇరుదేశాల మధ్య టారిఫ్‌లకు సంబంధించి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ నిర్ణయం కీలకంగా మారింది. ప్రస్తుతం సెర్గియో గోర్ వైట్‌హౌస్‌లో పర్సనల్ డైరెక్టర్‌గా ఉన్నారు. 38 ఏళ్ల సెర్గియో ట్రంప్‌నకు వీర విధేయుడు. అందుకే అతితక్కువ సమయంలోనే ఆయన ట్రంప్ పరిపాలన విభాగంలో స్థానం సంపాదించగలిగారు.

ఈమేరకు ట్రంప్ తన సోషల్ మీడియా ట్రూత్‌లో పోస్టు చేశారు. 'భారత్‌లో అమెరికా నూతన రాయబారిగా సెర్గియో గోర్‌ను నియమిస్తున్నాను. అంతేకాక దక్షిణ, మధ్య ఆసియా ప్రత్యేక రాయబారిగానూ విధులు నిర్వహిస్తారు. అమెరికాపై ప్రేమ కలిగిన 4000 మందిని ఎంపిక చేసిన సెర్గియో, వారిని తన టీం సభ్యులుగా నియమించుకున్నారు. మా ఫెడరల్ ప్రభుత్వ శాఖలు, ఏజెన్సీల్లోని 95శాతం ఉద్యోగాల్లో వారిని భర్తీ చేశారు. సెర్గియా భారత్‌కు వెళ్లేవరకు ప్రస్తుతం వైట్‌హౌస్‌లోనే ఆయన తన పాత విధులనే నిర్వహిస్తారు' అని పేర్కొన్నారు.

సెర్గియో నాకు గొప్ప స్నేహితుడు. చాలా ఏళ్లుగా నాకు అన్ని విషయాల్లోనూ మద్దతిస్తున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో నా విజయం కోసం ఎంతో కృషి చేశారు. నా బెస్ట్ సెల్లింగ్ పుస్తకాలను పబ్లిష్ చేసింది ఆయనే. మా ఉద్యమానికి మద్దతుగా నిలిచిన వాటిలో ఒకటైన సూపర్ ఫ్యాక్స్‌ను కూడా నడిపాడు. అమెరికా అధ్యక్ష సిబ్బందికి డైరెక్టర్‌గా అతని పాత్ర ఎంతో కీలకం. ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా కలిగిన ప్రాంతంలో (ఆసియా దేశాలను ఉద్దేశిస్తూ) నా అజెండాను అమలుచేయడానికి, దేశాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దడంలో నాకు సహాయపడడానికి నేను పూర్తిగా విశ్వసించే ఒక వ్యక్తి నాకు కావాలి. ఆ విషయంలో సెర్గియో గొప్ప రాయబారి అవుతాడు. సెర్గియోకు నా అభినందనలు" అని ట్రంప్ పేర్కొన్నారు.

## ఫర్నీచర్ సెక్టార్‌పైనా ట్రంప్ కన్ను

**టారిఫ్ ఇన్వెస్టిగేషన్ నడుస్తోందంటూ ప్రకటన - భారీ సుంకాలు విధించేందుకు సమాయత్తం**



ఇప్పటికే స్టీల్, అల్యూమినియం, ఆటో, ఇతర రంగాలపై టారిఫ్ ట్రేడ్‌తో ఆటాడుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇప్పుడు ఫర్నీచర్ సెక్టార్‌నూ వదిలేది లేదని హింట్ ఇచ్చారు. ఫర్నిచర్ దిగుమతులపై సుంకాలు విధిస్తామని తాజాగా ట్రూత్ సోషల్ వేదికగా పోస్టు పెట్టడమే దీనికి నిదర్శనం. "అమెరికాలోకి వచ్చే ఫర్నిచర్‌పై మేం భారీస్థాయిలో టారిఫ్ ఇన్వెస్టిగేషన్ నిర్వహిస్తున్నాం. 50 రోజుల్లో విచారణ పూర్తవుతుంది" అని ట్రంప్ తన పోస్టులో పేర్కొనడం.. ఫర్నిచర్ దిగుమతులపై భారీ సుంకాలు తప్పవని చేసిన హెచ్చరిక లాంటిదే. అయితే ఎంతమేరకు సుంకం విధిస్తారనే దానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. నార్త్ కరోలినా, సౌత్ కరోలినా, మిషిగన్‌కు తిరిగి ఫర్నిచర్ పరిశ్రమను తిరిగి తీసుకురావడానికే ఈ చర్యలని మాత్రం ట్రంప్ చెబుతున్నారు. యూఎస్‌లో ఫర్నిచర్, సంబంధిత పరిశ్రమలో జులైనాటికి 3,40,000మంది ఉపాధి పొందుతున్నారు. 2000తో పోల్చుకుంటే సగంమందే ఇప్పుడు ఆ రంగంలో పనిచేస్తున్నారు. ఇక, అగ్రరాజ్యానికి ఫర్నిచర్‌ను ఎగుమతి చేసే దేశాల్లో చైనా, వియత్నాం ముందువరుసలో ఉన్నాయి. 2024లో 25.5 బిలియన్ డాలర్ల విలువైన సామగ్రిని అమెరికా దిగుమతి చేసుకుందని గణాంకాలు చెబుతున్నాయి.

స్టీల్, అల్యూమినియం, ఆటో, ఇతర రంగాలపై ట్రంప్ సుంకాలు వేయడం తెలిసిందే. ఫార్మా, చిప్స్, క్రిటికల్ మినరల్స్ దిగుమతులపై పలు విచారణలు జరుగుతున్నాయి. ఇక భారత్‌పై రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు అదనపు సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 27నుంచి 50శాతం సుంకాలు అమల్లోకి రానున్న నేపథ్యంలో... వీటి గడువును ట్రంప్ పొడిగిస్తారని తాను ఆశించడం లేదని వైట్ హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో ఇప్పటికే పేర్కొన్నారు. గతంలో ట్రంప్ ప్రకటించినట్లుగా వచ్చేవారం కొత్త టారిఫ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉందన్నారు. సుంకాల్లో భారత్‌ను 'మహారాజ్'గా పేర్కొన్న ఆయన.. రష్యానుంచి చమురు కొనడం ద్వారా లాభదాయక కార్యక్రమాన్ని భారత్ కొనసాగిస్తోందని ఆరోపించారు. అమెరికా తమపైనే ఎక్కువ సుంకాలు విధించడంలో తర్కమేంటో అర్థం కావడం లేదని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

## కలుస్తారో లేదో తెలీదు!

**వాళ్లిద్దర్నీ కలపడం నూనె, వెనిగర్‌ను కలపడంలాటిదే**

**రష్యా, ఉక్రెయిన్ అధ్యక్షులపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు**

**రెండువారాలు దాటితే తానే నిర్ణయం తీసుకుంటానని వెల్లడి**



ఉక్రెయిన్–రష్యా యుద్ధానికి ముగింపు పలికేందుకు ప్రయత్నాలు చేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా–ఉక్రెయిన్ల మధ్య శాంతి ప్రయత్నాలపై రెండు వారాల్లో ముఖ్యమైన నిర్ణయం తీసుకుంటానని వెల్లడించారు. అయితే పుతిన్–జెలెన్ స్కీలతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం.. నూనె, వెనిగర్లను కలపడంలాంటి కష్టమైన ప్రక్రియగా అసహనం వ్యక్తంచేశారు. యుద్ధం ముగింపు విషయంలో వారు కలిసి పనిచేస్తారా? లేదా? అనే విషయంపైనా స్పష్టత లేదన్నారు. భవిష్యత్తులో వారిద్దరి మధ్య జరిగే సమావేశానికి తాను హాజరవుతానో, లేదోనన్న విషయంపైనా స్పష్టత లేదన్నారు.

ఉక్రెయిన్‌లోని అమెరికాకు చెందిన ఫ్యాక్టరీపై రష్యా దాడులు చేయడంపైనా ట్రంప్ మండిపడ్డారు. ఈవిధమైన రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే మాస్కో భారీ ఆంక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. యుద్ధం ముగింపునకు తాను ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పుతిన్ తీసుకుంటున్న చర్యలతో తాను ఏమాత్రం సంతోషంగా లేనని అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నారు. యుద్ధం విషయంలో జెలెన్స్కీ, పుతిన్‌ల వైఖరి తెలుసుకోవడానికి తనకు రెండువారాల సమయం పడుతుందని.. అప్పటిలోపు వారు ఓ ఒప్పందానికి రాకపోతే ఈ విషయంలో తానే నిర్ణయం తీసుకుంటానని.. అది భారీ ఆంక్షలా? లేదా సుంకాలా? లేకపోతే రెండూనా? అనేది తెలియజేస్తానని పేర్కొన్నారు.

మాస్కో–కీవ్ మధ్య శాంతిచర్చల ప్రయత్నాలు ముమ్మరం చేసిన ట్రంప్.. ఆ రెండు దేశాధ్యక్షులతోపాటు యూరోపియన్ దేశాల నేతలతోనూ ఇటీవల చర్చలు జరిపారు. త్వరలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్, జెలెన్ స్కీ ఇరువురూ సమావేశమయ్యేందుకు అమెరికా ఏర్పాట్లు చేస్తోందంటూ ప్రకటించారు. యుద్ధాన్ని ఆపాలంటే ఇరుదేశాలు కొంత భూమిని వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలని వ్యాఖ్యానించారు. త్రైపాక్షిక సమావేశానికి తాను సిద్ధమేనని జెలెన్స్కీ పేర్కొనడం తెలిసిందే. అయితే ఓవైపు ఈ విషయంపై అంగీకారాన్ని తెలుపుతున్న మాస్కో.. మరోవైపు ఉక్రెయిన్‌పై దాడులు కొనసాగిస్తోంది.

## వలసలకు ట్రంప్ దెబ్బ

**- 60యేళ్ల తరువాత భారీగా తగ్గిన ఇమిగ్రెంట్స్**

**- శ్రామికశక్తి తగ్గితే ఆర్థిక వ్యవస్థకు నష్టమే..**



మాస్ డిపోర్టేషన్, అరెస్టులు, చట్టపరమైన ప్రవేశాలపై ఆంక్షలు.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి వలసదారులపై విరుచుకుపడుతున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. దీంతో బంగారు భవిష్యత్తును తలుచుకుంటూ ఆ దేశానికి వెళ్లాలనుకునేవారి సంఖ్య తగ్గిపోతోంది. ఇదే విషయాన్ని ప్యూ రీసెర్చ్ సెంటర్ నివేదిక వెల్లడించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ మధ్య వలస జనాభా 15 లక్షలు తగ్గింది. దాంతో ఇమిగ్రెంట్స్ సంఖ్య 53.3 మిలియన్ల నుంచి 51.9 మిలియన్లకు పడిపోయింది. 1960 తర్వాత ఇలా వలసదారుల సంఖ్య క్షీణించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇది అనూహ్య మార్పును సూచిస్తోందని ప్యూ రీసెర్చ్ సెంటర్ డెమోగ్రాఫర్ జెఫ్రే పస్సెల్ మీడియాకు వెల్లడించారు. ఈ క్షీణత లేబర్ మార్కెట్‌పై పడుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. "అమెరికా జనాభాలో పనిచేసే వయసున్న వ్యక్తుల సంఖ్య పెరగడం లేదు. అలాంటప్పుడు ఈ దేశానికి వలసల నుంచే శ్రామికశక్తి లభిస్తుంది. ఈ శ్రామికశక్తి పెరగకపోతే.. ఆర్థిక వ్యవస్థకు కష్టమే" అని జెఫ్రే అభిప్రాయపడ్డారు. సరిహద్దుల నుంచి అక్రమంగా దేశంలోకి ప్రవేశించే వారి సంఖ్యను కట్టడి చేసేందుకు బైడెన్ హయాంలో చర్యలు తీసుకోవడంతో 2024 నుంచే ఈ మార్పు కనిపిస్తున్నప్పటికీ.. ట్రంప్ కఠిన వైఖరితో అది భారీగా పెరిగింది. అనధికారిక వలసల సంఖ్య కూడా తగ్గిందని నివేదిక పేర్కొంది. మాస్ డిపోర్టేషన్లు, బహిష్కరణను తప్పించేందుకు ఉన్న రక్షణలు తొలగించడమూ ఈ సంఖ్య తగ్గడానికి కారణమని వెల్లడించింది.

ఆర్మీ థీమ్ కారులో

# ధోనీ షికారు



భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, మిస్టర్ కూల్ ధోనీ ఎంఎస్ ధోనీ మరోసారి వార్తల్లో నిలిచాడు. సొంత ఊరు రాంచీలో ఓ అద్భుతమైన హమ్మర్ కారుతో రోడ్లపై ధోనీ షికారు చేస్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ కారు స్పెషల్ ఏంటంటే.. అది భారత సైన్యం థీమ్‌తో కనిపిస్తుంది. ఫైటర్ జెట్స్, ట్యాంకులు, విమానాలు, సైనికుల చిత్రాలతో ఈ కారు థీమ్ నిండి ఉంది. ఇది చూస్తే ఎవరికైనా వావ్ అనిపించక మానదు.

ఈ ఆర్మీ థీమ్ డిజైన్ కోసం ధోనీ ప్రత్యేకంగా ఆర్డర్ ఇచ్చాడట. రాంచీలో ఉన్న ఓ కార్ డీటైలింగ్ స్టూడియో హౌస్ ఆఫ్ మష్ దీనిని డిజైన్ చేసింది. స్టూడియో ఫౌండర్ అచ్యుత్ కిషోర్ తెలిపిన ప్రకారం 2024లోనే ధోనీ ఈ ఐడియా చెప్పాడట.

ఆ తర్వాత మెల్లగా ఫుల్ కస్టమ్ వర్క్ చేసి, ఈ యూనిక్ హమ్మర్‌ను రెడీ చేశారట. ధోనీ హమ్మర్ హెచ్2 మోడల్ ధర సుమారు రూ. 75 లక్షలు అని కార్ దిగ్గజ వెబ్‌సైట్ కార్‌దేఖో తెలిపింది. అయితే ఈ ఆర్మీ థీమ్ కస్టమైజేషన్ వల్ల మోడిఫికేషన్ ఖర్చుతో రూ. 5లక్షలు పెరిగినట్టు తెలుస్తోంది. అంటే ఈ కార్ మొత్తం విలువ ఇప్పుడు రూ. 80 లక్షల మేర ఉండొచ్చు.

# గిల్‌కు వైరల్ ఫీవర్

**- దులీప్ ట్రోఫీకి దూరం**



వైరల్ ఫీవర్‌తో నార్త్ జోన్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ దులీప్ ట్రోఫీకి దూరమయ్యాడు. మరో ఐదు రోజుల్లో దులీప్ ట్రోఫీ.. ఆపై పది రోజులకే ఆసియా కప్ మొదలవుతుంది. మొన్నటివరకూ ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌లో దుమ్మురేపిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆసియా కప్‌లో ఆడే భారత టీ 20 జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఎంపికైన విషయం తెలిసిందే. తాజాగా గిల్ వైరల్ ఫీవర్ బారిన పడినట్లు కథనాలు వస్తున్నాయి. ఇప్పటికే రక్త నమూనాలను బ్లడ్ టెస్టుకు పంపినట్లు సమాచారం. ఆ రిపోర్ట్ బీసీసీఐ వద్దకు చేరిందని.. దీంతో దులీప్ ట్రోఫీ నుంచి అతడికి మినహాయింపు దక్కిందని క్రికెట్ వర్గాలు తెలిపాయి. నార్త్ జోన్ జట్టు సారథిగా గిల్ స్థానంలో వైస్ కెప్టెన్‌గా ఉన్న అంకిత్ కుమార్ జట్టును నడిపించే అవకాశాలు ఉన్నాయి.

ఆసియా కప్ కోసం ఇప్పటికే భారత జట్టును ప్రకటించింది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో టీమిండియా బరిలోకి దిగనుంది. ఆసియా కప్ కోసం భారత్ సెప్టెంబర్ ఆరంభంలోనే యూఏఈకి పయనం కానుంది. సెప్టెంబర్ 5న తొలి ట్రైనింగ్ సెషన్ జరగనుంది. ఆ లోగా గిల్ పూర్తిగా కోలుకుంటే ఎలాంటి అవాంతరం లేకుండా దుబాయ్ చేరుకుంటాడు. ఎలాగూ దులీప్ ట్రోఫీలో అతడు ఆడటం లేదు.

ఆసియా కప్‌లో భారత్ తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడాల్సిఉంది. దీంతో ఫిటెనెస్‌ను అందుకోవడానికి గిల్‌కు ఇంకా చాలా సమయం ఉంది. కావాల్సినంత విశ్రాంతి దొరుకుతుంది. కాబట్టి, ఆసియా కప్‌లో గిల్ ఆడటం ఖాయంగానే కనిపిస్తోంది.

# తాహిర్ స్పిన్ మాయాజాలం.. హెట్‌మెయిర్ విధ్వంసం



దక్షిణాఫ్రికా లెజెండరీ స్పిన్నర్ ఇమ్రాన్ తాహిర్ 46 ఏళ్ల వయసులో అద్భుతంగా చెలరేగిపోయాడు. కరేబియన్ ప్రీమియర్ లీగ్-2025లో గయానా అమెజాన్ వారియర్స్‌కు సారథ్యం వహిస్తున్న తాహిర్.. శుక్రవారం ఆంటిగ్వాతో జరిగిన మ్యాచ్‌లో బంతితో మాయాజాలం చేశాడు. తన స్పిన్ ఉచ్చుతో ప్రత్యర్థి జట్టును దెబ్బతీశాడు. ఈ సౌతాఫ్రికా మాజీ స్పిన్నర్ తన నాలుగు ఓవర్ల కోటాలో కేవలం 21 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు.

అందులో ఒక మెయిడిన్ ఓవర్ కూడా ఉంది. అతడి బౌలింగ్ ధాటికి 212 పరుగుల భారీ లక్ష్య ఛేధనలో ఆంటిగ్వా- బార్బుడా ఫాల్కన్స్ కేవలం 128 పరుగులకే కుప్పకూలింది.

గయానా బౌలర్లలో తాహిర్‌తో పాటు డ్వేన్ ప్రిటోరియస్, షెఫెర్డ్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఆంటిగ్వా బ్యాటర్లలో కరీమా గోర్ 31 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగితా బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు.

**హెట్‌మెయర్, హెూప్ విధ్వంసం..**

అంతకుముందు బ్యాటింగ్ చేసిన గయానా అమెజాన్ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 211 పరుగుల భారీ స్కోర్ సాధించింది. గయానా వికెట్ కీపర్ బ్యాటర్ షాయ్ హెూప్ (54 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సులతో 82), హెట్‌మెయర్ (26 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సులతో 65), షెఫెర్డ్(8 బంతుల్లో 25) విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడారు.

ఆంటిగ్వా బౌలర్లలో వసీం, జైడన్ సీల్స్, మెకాయ్ తలా వికెట్ సాధించారు. మిగితా బౌలర్లంతా భారీగా పరుగులు సమర్పించుకున్నారు. ఐదు వికెట్లతో సత్తాచాటిన తహిర్కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# నెట్స్‌లో చెమటోడ్చిన విరాట్



వన్ డే మ్యాచ్‌ల్లో పునరాగమనం కోసం స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి చెమటోడుస్తున్నాడు. టీ 20లు, టెస్టులకు రిటైర్‌మెంట్ ప్రకటించిన విరాట్ కేవలం వన్ డేల్లో మాత్రమే కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాతో టీమ్ ఇండియా మూడు వన్డేలు ఆడనుంది. ఈ సిరీస్ అక్టోబర్ 19 నుంచి జరగనుంది. ఈ నేపథ్యంలో భారత జట్టు తరపున వన్డేల్లో పునరాగమనం కోసం విరాట్ కోహ్లి తీవ్రంగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఇందులో భాగంగా శుక్రవారం లండన్‌లోని లార్డ్స్‌లో ఇండోర్ నెట్స్‌లో అతడు సుదీర్ఘంగా బ్యాటింగ్‌లో సాధన చేశాడు. ఈ క్రమంలో అతడు స్పిన్, ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కొంటూ బ్యాటింగ్ చేశాడు.

ప్రస్తుతం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ద్వయం కేవలం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నారు. 2027 వన్డే ప్రపంచ కప్ వరకు వీరిద్దరూ జట్టులో కొనసాగాలని అభిమానులు కోరుకుంటున్నారు. అయితే దీనిపై ప్రస్తుతానికి అనిశ్చితి నెలకొంది. ఆస్ట్రేలియాతో వన్డే మ్యాచ్‌ల తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి రిటైర్మెంట్ ప్రకటిస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే వీటిని తాజాగా.. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ఖండించాడు.

ఓ కార్యక్రమంలో పాల్గొన్న శుక్లాను.. సచిన్ తెందూల్కర్ మాదిరిగానే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లికి ప్రత్యేకంగా వీడ్కోలు నిర్వహిస్తారా.. అని యాంకర్ ప్రశ్నించాడు. దీనిపై అతడు కాస్త తీవ్రంగానే స్పందించాడు. 'వారు ఎప్పుడు రిటైర్ అవుతున్నారు? రోహిత్, విరాట్ ఇప్పటికీ వన్డేల్లో ఉన్నారు. ఇంకా ఆడుతున్నారు కదా! అప్పుడే ఫేర్‌వెల్ గురించి మాట్లాడటం ఎందుకు? విరాట్ ఇంకా ఫిట్‌గా ఉన్నాడు. రోహిత్ శర్మ అద్భుతంగా పరుగులు రాబడుతున్నాడు..అని రాజీవ్ శుక్లా సమాధానం చెప్పాడు.

ఇప్పటి వరకు 302 వన్డేల్లో టీమ్ ఇండియాకు ప్రాతినిధ్యం వహించిన కోహ్లి.. 14,181 పరుగులు చేశాడు. ఇందులో 51 శతకాలు, 74 అర్ధశతకాలున్నాయి. 183 రన్స్ అతడికి వన్డేల్లో అత్యధిక స్కోర్. అలాగే 123 టెస్ట్ మ్యాచ్లో అతడు 9,230 రన్స్ చేశాడు. ఇందులో 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలున్నాయి. 254లి.. టెస్టుల్లో అతడి అత్యధిక స్కోర్. 125 టీ20 మ్యాచ్లో కోహ్లి 4,188 రన్స్ సాధించాడు. ఇందులో ఒక శతకం, 38 అర్ధ శతకాలున్నాయి. 122లి అతడి వ్యక్తిగత అత్యధిక స్కోర్.

# ఆసియా కప్ జట్టు ఎంపికపై విమర్శలు



వచ్చేనెలలో జరిగే ఆసియా కప్‌కు శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడం.. శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా జట్టులోకి తిరిగి తీసుకురావడం.. యశస్వి జైస్వాల్‌ను స్టాండ్ బై ప్లేయర్‌గా ఎంపిక చేయడం.. భారత క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అంతేకాదు.. ప్రసిద్ధ్ కృష్ణను కాదని.. హర్షిత్ రాణాను ప్రధాన జట్టుకు ఎంపిక చేయడంతో సెలక్షన్ కమిటీ తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. తాజా ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ అద్భుతంగా రాణించాడు. శ్రేయస్ గత ఐపీఎల్‌లో 17 మ్యాచ్‌ల్లో 175 స్ట్రైక్ రేట్‌తో 50.33 సగటుతో 604 పరుగులు చేశాడు. అంత అద్భుతంగా రాణించినా తాజా ఆసియా కప్ జట్టులో మాత్రం స్థానం దక్కించుకోలేకపోయాడు. అంతేకాదు.. ఆసియా కప్ కోసం సెలక్టర్లు ప్రకటించిన మరో ఐదుగురు రిజర్వ్ ఆటగాళ్ల జాబితాలో కూడా అయ్యర్‌కు చోటు దక్కలేదు.

అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్టర్ల నిర్ణయంపై భారత మాజీ ఆటగాడు సంజయ్ మంజ్రేకర్ విమర్శలు గుప్పించాడు. తాజాగా ఆసియా కప్ కోసం సెలక్టర్లు చేసిన పని లాజిక్‌కు అందడం లేదు. టెస్ట్ మ్యాచ్‌లో ప్రదర్శనను బట్టి టీ-20లకు ఓ ఆటగాడిని ఎలా ఎంపిక చేస్తారో అర్థం కావడం లేదు. టెస్ట్ మ్యాచ్‌ల్లో అతడి ప్రదర్శనకు టీ-20ల్లో లభించిన బహుమతిగా దీనిని అర్థం చేసుకోవాలా. దీని వెనుకున్న లాజిక్ నాకు అందడం లేదు. చాలా సంవత్సరాలుగా భారత సెలక్టర్లు ఈ విధానాన్నే అవలంబిస్తున్నారని సంజయ్ విమర్శించాడు. దేశీయ క్రికెట్‌కు అంతగా ప్రాధాన్యం ఇవ్వడం లేదనే కారణంతోనే అయ్యర్‌ను తప్పించారు. అందులో న్యాయం ఉంది. అయితే ఆ తర్వాత అయ్యర్ మెరుగయ్యాడు. ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అయ్యర్ బ్యాటింగ్ చేసిన తీరు అద్భుతంగా ఉంది. అతడి ఫుట్‌వర్క్ మెరుగుపడింది. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీలోనూ, ఐపీఎల్‌లోనూ ఆ ఫామ్‌ను కొనసాగించాడు. కొన్ని నెలలుగా అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చిన ఆటగాడిని ఎంపిక చేయకుండా సెలెక్టర్లు ఇచ్చే సందేశం ఏమిటని మంజ్రేకర్ ప్రశ్నించాడు.

**ప్రత్యక్ష ప్రసారం చేయాలి**

ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అర్హులైన చాలా మంది ఆటగాళ్లకు జట్టులో చోటు దక్కడం లేదు. అసలు ఓ ఆటగాడిని ఏ ప్రాతిపదికన ఎంపిక చేస్తున్నారు.. వేరొకరిని ఎందుకు పక్కనపెడుతున్నారు.. అన్న విషయాలపై ప్రతి ఒక్కరికి స్పష్టత రావాలంటే.. సెలక్షన్ కమిటీ సమావేశాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయాలని డిమాండ్ చేశాడు. చాలా కాలంగా నేను ఇదే మాట చెబుతున్నా. ఇప్పటికీ అదే అంటున్నా. ఏదో హడావుడిగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. అర్హులైన వారిని తప్పించడం గురించి ఒకటీ, అరా వాక్యాల్లో సమాధానం చెప్పడం సరికాదని మనోజ్ తివారి అభిప్రాయపడ్డాడు.

**వారిద్దరు అర్హులు..**

అదే విధంగా.. ఆసియా కప్ జట్టులో స్థానానికి అర్హులైన ఇద్దరు.. శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్. కానీ వీరిద్దరికి జట్టులో చోటు దక్కలేదు. ప్రస్తుత ప్రధాన కోచ్ గౌతం గంభీర్ పాత ఇంటర్వ్యూలో ఓసారి పరిశీలిస్తే.. టీ20 జట్టు నుంచి జైస్వాల్‌ను అస్సలు పక్కనపెట్టకూడదని అతడు చెప్పిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇప్పుడు కూడా స్వయంగా అతడే ప్రధాన కోచ్. అయినా.. యశస్వి జైస్వాల్‌ను చోటు దక్కలేదు కదా.. అంటూ టీమిండియా యాజమాన్యం తీరుపై మనోజ్ తివారి ఆగ్రహం వ్యక్తం చేశాడు.

## కుటుంబంతో గడిపేందుకే..



కుటుంబంతో ఎక్కువ సమయం గడపటం కోసమే క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాల్సి వచ్చిందని టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ చెప్పాడు. అశ్విన్ 2024 డిసెంబర్‌లో అకస్మాత్తుగా తన రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ నిర్ణయంతో అందరూ విస్మయానికి గురయ్యారు. బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో గబ్బాలో జరిగిన మూడో టెస్టు మ్యాచ్ అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నాడు. దీనికి గల కారణాన్ని అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్లో.. టీమిండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్‌తో ఇటీవల పంచుకున్నాడు. నేను అదే సరైన సమయం అని భావించాను. నా వయసు కూడా ఎక్కువైందని గ్రహించాను. నిజానికి ఇంకాస్త ముందుగానే.. 34-35 ఏళ్లలోనే వీడ్కోలు పలకాలనుకున్నానని అశ్విన్ చెప్పాడు. అలాగే కుటుంబంతో సమయం గడపడం కోసం కూడా తాను ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వివరించాడు. అశ్విన్.. భారత్ తరపున 106 టెస్టులు ఆడి 537 వికెట్లు తీసుకున్నాడు. అలాగే బ్యాటింగ్‌లో 3503 పరుగులు చేశాడు. ఇందులో 6 సెంచరీలు, 14 హాఫ్ సెంచరీలున్నాయి. 124.. అశ్విన్‌కు టెస్ట్‌ల్లో వ్యక్తిగత అత్యధిక స్కోర్. అలాగే అతడు 116 వన్డే మ్యాచుల్లో 156 వికెట్లు తీసుకున్నాడు. 65 టీ20 మ్యాచుల్లో 72 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక ఐపీఎల్లో 221 మ్యాచ్‌లు ఆడి 187 వికెట్లు సాధించాడు.

# ఈసారి థ్రిల్లర్‌కు భిన్నంగా..

'దృశ్యం' ఫ్రాంచైజీతో అన్ని చిత్ర పరిశ్రమల్లో గుర్తింపు పొందిన దర్శకుడు జీతూ జోసెఫ్ – కొత్త నిర్ణయం తీసుకున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్స్ ఇక చాలనిపించిందట. అందుకే –తదుపరి సినిమాలు కొత్తగా ప్రయత్నిస్తున్నట్టు చెప్పుకొచ్చారు. సంబంధిత ప్రాజెక్టు ఫెయిలైనా.. ప్రేక్షకులకు కొత్త అనుభూతి పంచామన్న తృప్తి ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. 'దృశ్యం', "దృశ్యం–2'కి భిన్నంగా 'దృశ్యం–3'ని తెరకెక్కించనున్నట్టు ఓ మీడియా సంస్థ ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడుతూ చెప్పుకొచ్చారు. "కెరీర్ ప్రారంభంలో నేను 'మై బాస్', 'మమ్మీ అండ్ మీ'లాంటి వినోదాత్మక చిత్రాలు తెరకెక్కించా. ఎప్పుడైతే 'దృశ్యం' వచ్చిందో.. అప్పటి నుంచి ఓ ఇమేజ్ చట్రంలో ఇరుక్కుపోయా. 'దృశ్యం' విజయవంతమైందన్న ఉద్దేశంతో 'దృశ్యం–2'ని రూపొందించాలనుకోలేదు. సీక్వెల్ చేస్తే బాగుంటుందని కొన్నాళ్లపాటు వచ్చిన సలహా మేరకు చేశా. ఇతర చిత్రాలతో పోలిస్తే.. లాజిక్స్ పక్కాగా ఉండేందుకు 'దృశ్యం–3' స్క్రిప్ట్ 10 పేజీలు ఎక్కువ రాయాల్సి వచ్చింది. 'దృశ్యం–4' ఉంటుందో లేదో ఇప్పుడే చెప్పలేను" అన్నారు. మోహన్‌లాల్ హీరోగా మలయాళంలో తెరకెక్కిన 'దృశ్యం', 'దృశ్యం–2' ప్రేక్షకులను థ్రిల్ చేసిన సంగతి తెలిసిందే. ఇవే టైటిళ్లతో తెలుగులో వెంకటేశ్ హీరోగా సినిమాలు తెరకెక్కాయి. అజయ్ దేవగణ్ కథానాయకుడిగా హిందీలో రీమేక్ కాగా, తమిళంలో కమల్‌హాసన్ 'పాపనాశం' పేరిట ప్రాజెక్టు చేశారు.



# ఇది కుటుంబ కథా చిత్రమే



కుటుంబ సమేతంగా వినోదాన్ని ఆస్వాదించేలా రూపొందిన చిత్రమే 'సుందరకాండ'అన్నారు నారా రోహిత్. ఆయన కథానాయకుడిగా కొత్త దర్శకుడు వెంకటేశ్ నిమ్మలపూడి తెరకెక్కించిన చిత్రమిది. శ్రీదేవివిజయ్ కుమార్, విర్తి వాఘాని కథానాయికలు. సంతోశ్ చిన్నపొళ్ల, గౌతమ్‌రెడ్డి, రాకేశ్ మహంకాళి నిర్మిస్తున్నారు. ఈనెల 27న చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. మూవీ ప్రమోషన్‌లో భాగంగా రాజమండ్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నారా రోహిత్ ఈ విషయాన్ని వెల్లడించారు.

# శ్రీలీల డ్యాన్స్‌కు ఎన్టీఆరే స్ఫూర్తి



శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించేందుకు జూ.ఎన్టీఆర్ స్ఫూర్తి అని శ్రీలీల తల్లి స్వర్ణలత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగపతిబాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్‌షోలో శ్రీలీల, స్వర్ణలత పాల్గొన్నారు. బాల్యంలో ఎన్టీఆర్ కూచిపూడి నృత్య ప్రదర్శనకు సంబంధించిన ఫొటోని డిస్‌ప్లే చేయగా.. స్వర్ణలత నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. "నాకు అమ్మాయి పుడితే డ్యాన్స్ నేర్పించాలని నిర్ణయించుకున్న క్షణాల్ని గుర్తుచేసే ఫొటో ఇది" అన్నారు. అప్పుడు ఎన్టీఆర్‌తో మాట్లాడారా? అన్న ప్రశ్నకు.. "1997లో లాస్‌ఏంజెలెస్‌లో జరిగిన 'తానా' సభల్లో మాట్లాడా. అనుకున్నట్టే శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించా" అని స్వర్ణలత చెప్పుకొచ్చారు. తాను తెలుగు, కన్నడ, హిందీ, ఇంగ్లిష్‌లో మాట్లాడగలనని, కొత్త భాష నేర్చుకోవడం ఎప్పుడూ ఆసక్తేనని శ్రీలీల ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 'కెరీర్‌లో దూసుకెళుతున్నావ్. వేరే హీరోయిన్ల అవకాశాలు కూడా తీసుకుంటున్నావ్' అంటూ  జగపతిబాబు సరదాగా చమత్కరించారు. ఈ ఎపిసోడ్ ఓటీటీ 'జీ 5'లో స్ట్రీమింగ్ అవుతోంది.

# కాంతార ప్రీక్వెల్‌పై షాకింగ్ న్యూస్?



కన్నడ సినిమానుంచి వచ్చి సంచలన విజయం సాధించిన రీసెంట్ చిత్రాల్లో నటుడు రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన కాంతార లెజెండ్ ఒకటి. తెలుగు స్టేట్స్‌లో భారీ హిట్టయిన ఈ సినిమా ఇపుడు ప్రీక్వెల్‌తో రాబోతుంది. అక్టోబర్ మొదటి వారంలో రాబోతున్న సినిమాకు మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో భారీ బిజినెస్‌ని ఆశిస్తున్నారట. ఏకంగా 100 కోట్లమేర డీల్‌గా మేకర్స్ కోట్ చేస్తున్నారట.

ఇది మాత్రం ఒక షాకింగ్ మొత్తమని చెప్పాలి. పార్ట్ 1 ఎంత పెద్ద హిట్ అయినప్పటికీ దానికి ప్రీక్వెల్ కూడా అదే రేంజ్‌లో హిట్ అవుతుందని చెప్పడానికి లేదు. ఇప్పటివరకు పాన్ ఇండియా ఆడియెన్స్‌ని ఎగ్జైట్ చేసిన సాలిడ్ కంటెంట్ కూడా ఇంకా రాలేదు. అయినప్పటికీ 100 కోట్ల డీల్ అంటే చాలా ఎక్కువే అని చెప్పాలి. మరి మేకర్స్ ఆశిస్తున్న అంతమొత్తం పెట్టి ఎవరు డిస్ట్రిబ్యూట్ చేస్తారో చూడాలి. ఇప్పటికే చాలా సినిమాల బిజినెస్‌లు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ సమయంలో ఈ సినిమాకి కూడా ఇంతమొత్తం అంటే ఓసారి ఆలోచించాల్సిందే.

# పక్కా ప్లాన్‌తో కనగరాజ్..?

కోలీవుడ్‌లోనే కాకుండా ఇండియన్ సినిమా దగ్గర కూడా బిగ్గెస్ట్ ఎవర్ కాంబినేషన్‌గా సూపర్ స్టార్ రజినీకాంత్ అలాగే యూనివర్సల్ హీరో కమల్ హాసన్ కలయికలో సినిమా పడబోతున్న సంగతి అందరికీ తెలిసిందే. దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో ఇది వరకే విక్రమ్, కూలీ సినిమాలు చేసిన వీరు ఇద్దరు కలిసి ఒకే సినిమాలో ఈ దర్శకుని అండర్‌లో కనిపించనున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్‌ని కొంచెం ఫోర్స్‌గానే ఇరికించినట్టు టాక్ నడుస్తోంది కానీ లేటెస్ట్ అప్డేట్ అయితే ఒకటి వినిపిస్తోంది.

ఈ సినిమా అనౌన్స్మెంట్ కోసం లోకేష్ కనగరాజ్ ఆల్రెడీ పనులలో ఉన్నట్టు తెలుస్తోంది. ఇది వరకు లోకేష్ కనగరాజ్ కూలీ తర్వాత కొంచెం గ్యాప్ తీసుకుంటానని చెప్పాడు. కానీ ఈ సినిమాకి డివైడ్ టాక్ రావడంతో అలాంటివి పెద్దగా తీసుకోకుండానే ఇద్దరితో కలిపి సినిమా తీసి హిట్ కొట్టాలని చూస్తున్నాడట. దీనితో అతి త్వరలోనే ఈ బిగ్ ప్రాజెక్ట్‌పై అనౌన్స్మెంట్ కూడా రాబోతుంది అని తెలుస్తోంది.

# చవితి కానుకగా ఓజీ సాంగట




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ కలయికలో సిద్ధమవుతున్న సినిమా "ఓజి". భారీ అంచనాలు సెట్ చేసుకున్న సినిమాలో పవన్ సరసన హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటించగా.. వీరి నడుమ సాగే బ్యూటిఫుల్ మెలోడీ సాంగ్‌ని రెండో పాటగా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. అయితే ఈ సాంగ్ రిలీజ్‌పై లేటెస్ట్ అప్డేట్ అందింది. ఆగష్టు 27న మేకర్స్ వినాయక చవితి కానుకగా పాటను విడుదల చేసే సన్నాహాలు చేస్తున్నారట. సో ఓజి సాంగ్ కేవలం మరికొన్ని రోజుల్లోనే రానుందని చెప్పవచ్చు. అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది. ఇక సినిమాకి థమన్ సంగీతం అందిస్తుండగా డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తోంది. అలాగే సెప్టెంబర్ 25న సినిమా గ్రాండ్‌గా రిలీజ్‌కి రాబోతుంది.

# రాషా.. పాగా వేస్తోందా?

కొత్త అందాల కోసం ముంబయి భామలను దింపడం కొత్త ట్రెండేమీ కాదు. ఇప్పటికే చాలామంది బ్యూటీస్ టాలీవుడ్ బాటపట్టగా...ఇప్పుడు మరో స్టార్ కిడ్ టీటౌన్‌లో ల్యాండ్ అయ్యేందుకు రెడీ అయింది. అటు ముంబయి భామలు సైతం... బిగ్ ప్రాజెక్ట్ అయితే చాలు సైన్ చేయడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే దీపిక పదుకొణే, ప్రియాంక చోప్రా, జాన్వీ కపూర్ క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా మారగా... ఇప్పుడు మరో స్టార్ కిడ్ టాలీవుడ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయినట్లు న్యూస్ చక్కర్లు కొడుతోంది. ప్రముఖ నటి రవీనా టాండన్‌కు టాలీవుడ్ సుపరిచితమే. బాలకృష్ణ, నాగార్జున, మోహన్‌బాబు, వినోద్ కుమార్ సినిమాలలో రవీనా నటించింది. ఇప్పుడు ఆమె కూతురు రాషా తడానీ టాలీవుడ్ ఎంట్రీ ఆల్ మోస్ట్ ఖరారైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే తన అందం, నటనతో బాలీవుడ్‌ను షేక్ చేస్తోంది రాషా. ఎప్పటికప్పుడు ఫ్యాషన్ లుక్‌లో కనిపిస్తూ సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. ఆ అందాల భామ ఘట్టమనేని వారసుడి సినిమాతో టాలీవుడ్ అరంగేట్రం చేయనున్నట్టు తెలుస్తోంది. రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ, బోల్డ్ డైరెక్టర్ అజయ్ భూపతి కాంబోలో వస్తున్న మూవీలో హీరోయిన్‌గా ఆమెనే తీసుకోవాలని అనుకుంటున్నారట. ఈ చిన్నదాన్ని ఒప్పించేందుకు చర్చలు కూడా జరిగాయని, నటించేందుకు ఆమె కూడా ఆసక్తి చూపుతున్నట్టు సమాచారం. కూతురు కెరీర్‌ను గాడిలో పెట్టే పనిలో ఉన్న రవీనా టాండన్... ఇటీవల 'కేజీఎఫ్ – 2'లో రమికా సేన్ పాత్రలో మెప్పించింది. ఇప్పుడు తల్లి బాటలోనే కూతురు కూడా సౌత్‌లో సత్తా చాటాలనుకుంటోంది. మరీ సౌత్‌లో ఈ బ్యూటీ ఫ్యూచర్ ఎలా ఉంటుందో చూడాలి.

